Reg. No. 1118. విడివత్రికలధరా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Tuesday, 16-3-43 No. 304

భార్కోవు నుండి రష్యను నిర్గమనము

మాస్కోరంగంలో జర్మనుల తిరుగుదాడి

మాస్కో, మార్చి 16:—

తమ పైని కౌకాసస్ పర్వతముయొక్క ఉత్తరపు ప్రకారము మార్చి 15వ తేదీ ఖార్కోవునగరమును తమ సేనలు ఖాళీ చేసినట్లు రష్యను ప్రకటనలో కలదు. ఖాళీచేయుటకు ముందు ఘోరయుద్ధము జరిగెను. జర్మనులిచ్చట రెండులక్షల సేనను సెయ్యిటాంకులను ఉపయోగించిరి. ఎరుటపడి పోరునడుపు 600 మంది శత్రు సయినికులొకచోట మరణించిరి. ఈనగరం కొరకు యుద్ధము ప్రారంభమై ఇది రెండవ వారము. నగరములోని సోవియటు సేనకు ఉత్తరదక్షిణ పశ్చిమ దిశలనుండి ఒక్కమారుగా వత్తిడి ఏర్పడెను.

మాస్కోరంగం

మాస్కో, మార్చి 15:—

మాస్కోరంగంలో వ్యాస్మాకు పడమరగాను వైరృతిగాను శత్రువు గొప్ప టాంకు దళములతోను, కాల్బలముతోను విమానదళముతోను పెద్ద యెత్తున తిరుగుదాడులు ప్రారంభించినట్లు సోవియటులేడియో ప్రకటించినది. ముఖ్యముగా వ్యాస్మాకుదక్షిణమున తిరుగుదాడులు చాలాతీవ్రతవహించెను. కొన్నిబస్తీలు యుద్ధస్థలములుగా మారెను. రెండుసార్లు జర్మనులను నిలువరించి పదమరగా వెనుకకునెట్టినట్లు సోవియటు ప్రకటన తెలుపుచున్నది. సెమ్లెవో ఇప్పుడు రష్యనుల చేతిలో కలదు.

స్మాలెన్స్కువంకకు సోవియటు పురోగమనం

వ్యాస్మాకు వాయవ్యమున నీపరునది దాటి అచ్చటినుండి స్మాలెన్స్కు వంకకు దారితీయు రష్యనుసేన జర్మనుల కోటల పంక్తులను మూడింటిని ఛేదించి నార్లనదాని వద్దకు వచ్చెను. స్మాలెన్స్కుకు 80 మైళ్ళ ఉత్తరమున గల ఖోంజిఖారాన్స్కీ పట్టణము సోవియటుఆక్రమణముక్రిందకు వచ్చెను. బియలీ ప్రదేశమున బాటులినాయు మరి కొన్నిస్థలములును వారికి పట్టుపడినవి.

లెనిన్గ్రాదురంగం

ఇల్మెన్సరస్సుకు దక్షిణమున రష్యనులు శత్రుదుర్గమును వశపరచుకొని ఒకనదిని దాటిరి.

గ్రీసు రాజు

ఈజిప్టుకు ఆగమనము

కైరో, మార్చి 15:—

గ్రీసురాజు ప్రధాన మంత్రి యగు సోఫరస్ గారితో కలసి ఇంగ్లండు నుండి ఈజిప్టు వచ్చిరి. ఈజిప్టు ముఖ్యపట్టణమగు కైరోలో దిగిరి.

బర్మాలో తీవ్రపోరాటం

శత్రుదాడులు ప్రతిఘటింపబడెను

న్యూఢిల్లీ, మార్చి 15:—

ఈ వారాంతమున రతేడాంగు ఏరియాలో దారుణమగు పోరాటం ప్రారంభమైనదని ఇండియా యుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. శత్రువు విశేషముగా సైన్యసహాయం పొంది రతేడాంగుకు కొద్ది మైళ్లు ఉత్తరమున మనసేనల వామభాగమున పలు దాడులు సాగించి తీవ్రముగా దెబ్బతీసెను. ఈ పరిస్థితిని ఎదుర్కొనుటకు ముందుగానే బలమును సర్దుకొని యుండిన మన సేనలు శత్రుదాడులను బాగా ప్రతిఘటించి జయప్రదముగా భగ్నపరచెను. జపానీయులు విశేషముగా పాతికతులను సామగ్రిని యుద్ధమున నష్టపడిరి.

ఉభయ పక్షముల పరామర్శలు చురుకుగా వ్యవహరిస్తున్నవి. వారి మధ్య అనేక పోరాటములు జరిగెను. ఇంకా పోరాటము సాగుచున్నది.

టౌంగ్యోయిక్ ప్రాంతమున తెలుపదగిన విశేష మేమీ లేదు.

భూసైన్యాలకు సహాయముగా ఆర్. ఏ. యఫ్. విమానాలు నిన్న యుద్ధరంగమున శత్రుస్థావరములను మంచి ఫలితములతో బాంబు చేసెను. ఒకచోట కొన్ని శత్రువిమానాలు మన విమానాలను అటకాయించెను. అపుడు జరిగిన పోరాటంలో కొన్ని శత్రువిమానాలు యెక్కువగా చెడిపోయెను.

ఆక్యాబు, మాండలేలపై దాడి

నిన్నరాత్రి వెల్లింగ్టన్ విమానాలు మాండలే రైల్వేయార్డులను బాంబుచేసెను. బాంబుదెబ్బల మాలమున అక్కడ పెద్ద మంటలు లేచెను. శనివారం ఉదయమున డ్లైస్కీము విమానాలు టౌంగ్యెయిల్ ప్రాంతమున లక్ష్యాలను, యితర విమానాలు అక్యాబును బాంబుచేసెను. ఈ చర్యలన్నిటిలో పాల్గొన్న మన విమానాలలో 3 విమానాలు తిరిగిరాలేదు.

గోకోటీకి వంతెనపై బాంబులు

అమెరికను మధ్యరకవిమానాలు మార్చి 14వ తేదీని బర్మాలోని గోకోటీకి వంతెనను బాంబుచేసెను. వంతెన యొక్క పెద్ద స్తంభమునకు సూటిగా బాంబుదెబ్బతగిలినట్లు తెలుపబడెను. ఇతర బాంబులు వంతెన అడుగు భాగమున యిరువైపుల ప్రేలుట కానవచ్చెను.

మాల్మీను డాకులను కూడా అదేరోజున మనవిమానాలు బాంబులుచేసెను. బాంబులన్నీ లక్ష్యాలకు తగిలి ప్రేలెను. గిడ్డంగులు మిల్లులకుకూడా తగిలెను. మన విమానాలన్ని భద్రముగా తిరిగివచ్చెను.

మార్చి 13 వ తేదీ కొన్ని బరువు బాంబర్లు పాజన్ డాంగ్ రైల్వేవంతెనను బాంబు చేయవెళ్లినపుడు శత్రువిమానాలు మన వాటిని అటకాయించెను. ఒక శత్రువిమానం నష్టమైనదని నిర్ధారణగా తెలిసెను. మరొకటి బహుశా నష్టమయియుండును. మన విమానాలు రెండు కన్పించలేదు.



యుద్ధము దీర్ఘకాలము సాగవచ్చును

హాల్‌గారి ప్రకటన

వాషింగుటను, మార్చి 15:—

అమెరికా కార్యదర్శి కార్డెల్ హాలుగారు బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెను గారితో సంప్రదించిన మీదట యీవారాళ యీ క్రింది విధముగా ఒక ప్రకటన గావించిరి. అన్ని విధాలలో నిమ్మళముగా ఆలోచించినట్లైతే యుద్ధం దీర్ఘకాలం సాగవచ్చునని తట్టుచున్నది.

సంపూర్ణమైన ఏకీభావం అవసరము

హాల్‌గారు ఒక పత్రికావిలేఖరుల సభలో మాట్లాడుచుండిరి. ఆసభలో ఈడెను గారు బ్రిటిషు రాయబారి హాలిఫాక్సు ప్రభువు హాజరైరి.

ఈడెనుగారితో యిప్పటివరకు జరిగిన మాటలు చాలా సంతృప్తికరముగా నున్నవని హాల్‌గారు చెప్పిరి. ముఖ్యమైన మిత్రదేశాల ప్రభుత్వాలమధ్య యుద్ధంయొక్క ప్రతిఘటనము ముఖ్యసమస్యలను గూర్చియు యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యలను గూర్చియు బాగా ఏకీభావముండుట అవసరమని హాల్‌గారు నుడివిరి.

చైనీయ విదేశాంగమంత్రి సంప్రదింపు

చైనీయ విదేశాంగమంత్రి డా॥ సూంగ్ గారు నిన్నరాత్రి బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్ గారితో సంప్రదించిరి.

చైనా – జపాను సంబంధాలు

కొత్త విధానము అనుసరించబడునని టోజో చెలుపుట

లండను, మార్చి 15:—

జపాను ప్రధాని టోజోగారు నాంకింగు ప్రభుత్వముతో యుద్ధ నిర్వహణ ప్రయత్నములగూర్చి ఆలోచించి తిరిగి వచ్చిన మీదట చైనా–జపాను ప్రభుత్వాల మధ్య సంబంధాలను జపాను ప్రభుత్వము కొత్త విధాన మనుసరించి సాగింపదలచి యున్నదని ప్రకటించినట్లు టోకియో రేడియో తెలిపెను.

జపానువై విమానదాడులు జపానుపత్రికల హెచ్చరిక

లండను, మార్చి 15:—

చైనాలోని స్థావరములనుండి జపానుపై విమానాలదాడులు జరుగవచ్చునని యందుకు ప్రజలు సంసిద్ధముగా నుండవలెననియు టోకియో పత్రికలన్ని హెచ్చరించినవని జర్మనురేడియో తెలుపుచున్నది. చైనాలో మిత్రదేశాల వైమానికస్థావరాలు అభివృద్ధి చేసి ఇండియానుండా వాటికి సప్లయిలు అందజేయబడుచున్నవని ఒక జపానీయ పత్రిక వ్రాసినదనికూడా జర్మను రేడియో తెలిపెను.

బిర్చెల్ జపానీయుల ఖైదీగానున్నాడు

సెంటుజాన్, మార్చి 15:—

గత ఏప్రిలులో సింహళమున కొక జపానీయ నౌకాదళము సమీపిస్తున్నదని ముందుగా హెచ్చరించి ఆశత్రు నావల ఓటమికారకుడైన స్క్వాడ్రన్ లీడర్ యల్. జే. బిర్చెల్ అను నతడు యిపుడు యోకహామాలో జపానీయుల ఖైదీగా నున్నట్లు ఆయన భార్యకు వర్తమానం తెలిసెను. అతడుచనిపోయినట్లు మొదట ఎంచబడెను.

వాలెస్‌గారి పర్యటన

వాషింగుటను, మార్చి 14:—

తాను లాటిన్ అమెరికా దేశాలగు కొలంబియా పనామా, చిలీ, బొలివియా పెరూ, ఈక్వెడారులందు మార్చి 18 నుండి ఏప్రిలు 26 మధ్యకాలములో పర్యటనము చేయునట్లు అమెరికను ఉపాధ్యక్షుడు వాలెస్‌గారివారు తెలిసిరి.

అల్యూషియనులపై మిత్రవిమాన సంరంభము

లండను, మార్చి 14:—

అల్యూషియను దీవులలో కిస్కాలోని శత్రువిమానములలో కొన్నిటిని విమాన పోరాటములో అమెరికను విమానములు కూల్చెను.

కాంగ్రెస్‌తో రాయబారములు ప్రారంభింపుడు

నాయకులను విడుదల చేయవలెను

భారత అసెంబ్లీలో అధికారేతర సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 15:—

ఫైనాన్సుబిల్లు మొదటి రీడింగుపై భారత అసెంబ్లీలో నేడు మరల చర్చ ప్రారంభింపబడెను.

కాంగ్రెసు నాయకులను విడుదల చేయవలెను

గత శుక్రవారము నాడు పూర్తి కాని ఉపన్యాసమును లాల్‌చందు నవల్రాయి గారు సాగించుచు, రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుటకై ప్రభుత్వము వారు కాంగ్రెసుతో రాయబారములు జరుపవలెననియు, కాంగ్రెస్ నాయకులను విడుదలచేయవలెననియు లేదా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గాంధీమహాత్మునితో సంప్రదించుటకైనను అవకాశ మొసంగవలెననియు చెప్పెను. ఇట్లు చేయుచో కాంగ్రెస్‌వారు తమ వైఖరిని పునర్విచారించుకొనుట కవకాశము కలుగును. పునర్విచారించుకొనవనిచో బాధ్యత కాంగ్రెసువారిమీదనే యుండును అని నవల్రాయిగారు చెప్పిరి.

లీగువారు ప్రతికూలముగా వోటు చేసెదరు

ఫైనాన్సుబిల్లు యెడల ముస్లిమ్‌లీగు వైఖరిని వివరించుచు మహమ్మద్ యామిన్ ఖానుగారి రిట్లు చెప్పిరి:—

ప్రభుత్వమువారనేక గొప్పపొరబాట్లు గావించి యుండుటచే ఫైనాన్సు బిల్లుకు వ్యతిరేకముగా వోటుచేయుటకంటె ముస్లిం లీగు పార్టికి గత్యంతరములేదు. ప్రజాభిప్రాయము మనుమన్నింపకుండుతాము పరిపాలింపగలమని ప్రభుత్వమువారు తలచుచున్నట్లున్నది. ప్రభుత్వమువారు తమ వైఖరిని పూర్తిగా మార్చుకొనువరకు మేము సహాయము చేయము.

వెంటనే స్వాతంత్ర్య ప్రకటన గావింపవలెను

కాంగ్రెసును మీరు నమ్మజాలని చో కాంగ్రెస్ మినహా తక్కినపార్టీల యందు నమ్మకముంచి అధికారమును వారి హస్తగతముచేయుడు. కాంగ్రెస్‌పార్టీవారి విశ్వాసమునకు మీరు పాత్రులు కాజాలని చో ఏ యితరపార్టీ విశ్వాసమునైనను మీరు పాత్రులైతిరా? ఇదివరలో మీరు చేసిన పనులనుబట్టి, యుద్ధానంతరము మాకు స్వాతంత్ర్యము లభించునని మీరు చెప్పిన మాటలను పూర్తిగా విశ్వసింప వీలు లేకున్నది. యుద్ధములో మిత్రమండలి వారితో కలసి పనిచేయ వీలగుటకుగాను భారతదేశమునకు స్వాతంత్ర్య మొసంగబడునని వెంటనే అసందిగ్ధముగా ప్రకటన చేయవలెను. ఇట్లు చేసినచో అస్వతంత్ర దేశముగా కాక తన స్వాతంత్ర్యమునకును ఇతర దేశముల స్వాతంత్ర్యమునకును భారతదేశము పోరాడుటకు అవకాశము కలుగును. భారతదేశము నందలి వివిధ పార్టీలవారు ఏకము కావలెను.

ప్రభుత్వమువారు ధరలను సరిగా కంట్రోలు చేయకపోవుటవల్ల ప్రస్తుత దుస్థితి యేర్పడెననియు, ప్రభుత్వమువారు ఖర్చులు తగ్గింపవలెననియు చెప్పుచు యామిన్ ఖాను గారు ఉపన్యాసము పూర్తిచేసిరి.

చక్కెర ధరలు

ఆహారశాఖ డిప్యుటీ కార్యదర్శి కె. జి. అంబేడ్ గోంకర్ గారిట్లు చెప్పిరి:—

ప్రస్తుతము వర్తకులు విపరీతముగా లాభములు పొందుచున్నమాటనిజమే. కాని ఈ వర్తకులు ఒక్క ప్రభుత్వమువారినిమాత్రమే వంచించి లాభములు పొందుటలేదు. ప్రజలను గూడ వంచించుచున్నారు. దీనిని ప్రజలు తీవ్రముగా ఖండింపవలెను. (జమ్నాదాసు మెహతా: ప్రభుత్వమువారు తీవ్రచర్య వైనొనవలెను.) ఒక్క ప్రభుత్వచర్య వలన యెక్కువ ప్రయోజనముండదు. బలీయమగు ప్రజాభిప్రాయము మాత్రమే ఈస్థితిని చక్కజేయగలదు. సభివారిందుకు తోడ్పడవలెను.

చక్కెర ధర మణుగునకు 2-5-0 పెంచుటవల్ల ఉత్పత్తిదారులకు చాల ద్రవ్యము లభించెననుట నిజమేకాని ఉత్పత్తిదారు ద్రవ్యము కోరలేదనుట నిజముకాదు. ధరలు పెంచవలెనని 'సుగర్ సిండికేటువారు' తీర్మానించియుండిరి. ధరలు పెంచినచో చాల ఫ్యాక్టరీలు మూతపడియుండెడివి. ప్రభుత్వమువారు ప్రజలకు బాగ్యులగుటచే ఫ్యాక్టరీలు మూతిపడుటకు అంగీకరింపజాలరు. ధరలు పెంచినను చక్కెర అన్ని వస్తువులకంటే చవకగానున్నది. ధరలు హెచ్చించుట ఒక్క ఉత్పత్తిదార్లకు మాత్రమేగాక ప్రజలకుగూడ అత్యావసరము.

ఐరోపీయపార్టీ ప్రతినిధి

ధరలకనుగుణముగా అలవెన్సులు పెంచవలెననియు, అలవెన్సుల నిచ్చుటలో భారతదేశమందంతట ఒకే పద్ధతి నవలంబింపవలెననియు, దినుమతి లైసెన్సు లిచ్చుటలో ఆలస్యము జరుగుచున్నదనియు, ప్రభుత్వశాఖలలో మాటిమాటికి మార్పులు జరుగుచున్నవనియు, ఆహారపదార్థముల ధరలు మాత్రమేగాక ఓడలధరలుగూడ కంట్రోలు చేయవలెననియు ఐరోపీయ గ్రూపు ప్రతినిధి గ్విల్డుగారు చెప్పిరి. భారతదేశమునందు దళారీలు, వర్తకులు విశేషలాభములు పొందుచున్నారనియు, ఈస్థితిని వెంటనే అపుచేయవలెననియు గ్విల్డుగారు చెప్పిరి.

దేశరక్షణశాఖ కార్యదర్శి ప్రత్యుత్తరము

భారతసైనికులు, నావికులు, వైమానికులు వివిధరంగములలో చూపిన ధైర్యపరాక్రమములను దేశరక్షణ శాఖ కార్యదర్శి ప్రశంసించెను. బర్మాయుద్ధము విషయమై యుద్ధవిలేఖరులలో చాలమంది, భారత పత్రికలు సమరసముగానే వ్యాఖ్యానములు చేయుచుండిరనియు, శత్రువుకు సంగతులు తెలియకుండుటకుగాను పత్రికలవారు, విలేఖరులు ఊహలను అతిశయోక్తులను తొక్కపట్టవలసి వచ్చెననియు, బర్మా యుద్ధము విషయమై విపరీతమైన ఆశ, విపరీతమైన నిరుత్సాహము కలుగకుండు విధమున వార్తాప్రచురణము గావించుటకు ప్రయత్నములు జరుగుననియు త్రివేదిగారు చెప్పిరి.

ఖైదీలగు భారతసైనికాధికారుల జీతములు

యుద్ధఖైదీలుగానున్న భారతసైనికాధికారుల జీతములు ఖైదీలుగానున్న బ్రిటిషు సర్వీసు ఆఫీసర్ల జీతములకంటె తక్కువ కావు. ఖైదీలుగానున్న భారత సైనికాధికారుల జీతములు బ్రిటిషు సర్వీసు ఆఫీసరు జీతములకంటె యెక్కువగా నున్నవి. ఖైదులోనున్న భారత సైనికాధికారుల జీతములు 100 కి 25 వంతులు తగ్గింపబడును. కుటుంబమునుండి వేరైపోయినందుకుగాను యితరత కొసంగబడిన అలవెన్సు యిప్పుడు

(3-వ పేజి చూడుడు)

బెంగాలు అసెంబ్లీసభ

లాండు రివిన్యూ కమిషనువారి సూచనలు

కలకత్తా, మార్చి 15:—

నేడు బెంగాలు అసెంబ్లీసభ జరిగినది. లాండు రివిన్యూకమీషనువారు చేసిన సూచనలను సభలో రివిన్యూమంత్రి పి.ఎన్. బెనర్జీగారి రిటుల వివరించిరి. ఆపెరమెంటు సెటిలుమెంటును రద్దుచేయవలెను. వ్యవసాయదారులందరును డైరెక్టుగా ప్రభుత్వముతోనే సంబంధము కలిగి యుండవలెను. గనుక భూములు నన్నిటిని కొరతమువారు స్వాధీనపరచుకొనవలెను." అని యీ కమిషనువారు సూచించిరి.

విమానదాడులలో నష్టపడినవారి సంఖ్యను తెలుపగూడదనుట

బెంగాలులో జపానువిమానములు సలిపిన దాడులవలన నష్టపడినవారి సంఖ్యను తెలుపవలెనని నేడు బెంగాలు అసెంబ్లీ సభలో ఒక సభ్యుడడిగెను. "ఈ సంఖ్యలను వెల్లడించుట చాలా హానికరము." అని ప్రధానమంత్రి ఫజలులహకు గారనిరి. బెంగాలులో జననష్టమును గురించి మంత్రి బెనర్జీగారి రిటుల తెలిపిరి.

"1942 అక్టోబరు నెలలో మిదునాపూరు జిల్లాలో తుపానును ఉప్పెనయును కూడా యేకకాలముననే కలిగెను. వీటివలన 14433 మంది మనుష్యులు చనిపోయిరి. 88000 పశువులు మృతినొందెను. ఈ తుపాను ఫలితముగా యీ జిల్లాలో అంటు వ్యాధులు ప్రబలమైనవి. కలరా వలనను క్రిమి సంబంధమైన గ్రహణి వ్యాధివలనను 1600 మంది చనిపోయిరి. ఈ తుపానువల్ల యీ జిల్లాలో 5,27,000 యిళ్లకు నష్టము కలిగినది. వీటిలో కొన్ని పూర్తిగా కూలిపోయినవి. తక్కినవి శిథిలమైనవి. వీటిలో ప్రజలు నివసించుటకు వీలులేదు. ఈ జిల్లాలో ఒక్క కాంటాయి సబు డివిజనులోనే తుపానువలనను ఉప్పెనవలనను మిక్కిలి హెచ్చుమంది అనగా 10932 మంది చనిపోయిరి." (అ. ప్రె.)

జపాను నూతన దండయాత్రకు సిద్ధం?

ఆస్ట్రేలియా వాయవ్యదిశను శత్రుసేనల సమీకరణం

లండను, మార్చి 15:—

సాలమను, న్యూబ్రిటను, న్యూగినీదీవులను సేనలతోనింపి అచ్చటినుండి ఆస్ట్రేలియా ఈశాన్యభాగము పై దండెత్తుటకు జపాను ఇంతవరకు చేసిన సంరంభమును అమెరికనులు భగ్నముగావించిరి. అమెరికను ఆస్ట్రేలియను సేనలు న్యూగినీ సాలమను దీవులలో ప్రవేశించి యుద్ధముచేసెను. న్యూబ్రిటనులో గల జపాను స్థావరములపై నిత్యము విమానదాడులు సాగుచున్నవి.

ఇచ్చట తన ఆటలు సాగకపోవుటవల్ల జపాను ఆస్ట్రేలియా వాయవ్యభాగముపై దండెత్తు నుద్దేశ్యముతో డచ్ ఈస్టిండీసులో ఇప్పటికు సేనలను యుద్ధనావలను విమానములను కేంద్రీకరించుచున్నట్లు మిత్రమండలి విమానములకు గోచరమైనది. అంబాయినా జోబోలలో, సైనికులను జేరవేయు నావలును, సప్లయిలు జేరవేయు నావలును జపానువారికి ఎక్కువగా నున్నవి. డోబో ఆస్ట్రేలియా వాయవ్యపు కోస్తాలో నున్న డార్విన్‌కు 600 మైళ్ల దూరము. అంబాయినాలో జపాను క్రొత్త విమానాశ్రయములను నిర్మించుకొనుచున్నది.

శత్రునావల విధ్వంసము

న్యూగినీలో నిన్న వేవాక్ దగ్గర జపాను వారికి 8 వేల టన్నుల సైనికనావ, 400 టన్నుల సప్లయినావ, ఒక పెట్రోలునావ మునిగిపోయెను. ఒక పెద్ద డిస్ట్రాయరు దెబ్బతిన్నది.

సాలమను దీవులలో రెండవో దీనిదగ్గర ఒక చిన్న జపాను నావ ధ్వంసమైనది.

వేవాక్‌పై విమానదాడి

న్యూగినీలో వేవాక్ పట్టణము తీవ్రమగు మిత్రమండలి విమానదాడికి గురియయ్యెను.

సాలమనులలో బూకాలోని జపాను విమానాశ్రయమునకును, న్యూబ్రిటనులో యూబిలీలేవుకును, టిమాను లో డీలీలోని శత్రుసైనిక స్థావరములకును బాంబు ప్రయోగమువల్ల నష్టము కలిగినది.

ఫ్రాన్సులో తిరుగుబాటు

గొరిల్లాదళముల విజృంభణ

జ్యూరిచ్, మార్చి 15:—

ఫ్రాన్సువిముక్తికై ఉత్తరాఫ్రికాలో డిగాల్ జీరోగార్లు చేయుచున్న ప్రయత్నములతోపాటు ఫ్రాన్సులోపల ఫ్రెంచివారు రహస్యముగా తయారుచేసిన సైనికదళములును పాటుపడుచున్నవి. సావాయి పర్వతములు ఫిటి స్థావరము. 1940 లో పెటెయిను ప్రభుత్వము జర్మనీతో యుద్ధవిరామపు ఒడంబడిక గావించుకొనియుండనిచో మరి కొంతకాలము తాము యుద్ధము చేయగలిగి యుందుమని ఈ సైనికదళముల విశ్వాసము; హాటుసావాయి ప్రదేశమున 3 జర్మను విమానములను నిన్న ఇవి నాశనము చేసెను.

రష్యావద్ద జపాను సేన తొలగింపబడినది

జర్మనీ కలవరము

జ్యూరిచ్, మార్చి 16:—

రష్యా తూర్పుభాగమును సైబీరియావద్ద జపాను ఇంతకాలముంచిన సేనలను చాలా వరకు తొలగించినట్లు జర్మనీలో వార్త తెలిసెను. రష్యాకు ఈవిధముగా జపాను వలని భయముతగ్గిన, తూర్పుభాగమున రక్షణకు గాను ఉంచిన తన సేనలనుగూడ పడమటి భాగమున జర్మనులతో పోరుటకై తెప్పించుకొనును. రష్యాలో జర్మనులకు వత్తిడి ఎక్కువగును. కనుక జపానుచర్య జర్మనీకి కంటకము కలిగించినది.

బర్మాలో జపానువారి తిరుగుదాడి

"ఇండియాకు గడ్డురోజులు గడవలేదు"

లండను, మార్చి 16:—

"మిత్రమండలి సేనలపై జపాను సేన లెదురు తిరిగి బర్మాలో పెద్ద యుద్ధము ప్రారంభించినవి. తత్ఫలితమేమైనను, ఇండియా విషయమై అదుర్దాపడవలసిన రోజులు గడచిన వనుటకు వీలులేదు. జపానువారి కాల్బలము తగ్గలేదు. కాని చాలా దూరము నుంచి బర్మాలోని జపానువారికి క్రొత్త సేనలు రావలసియున్నవి. ఆ మార్గములనుగూ విమానములు ధ్వంసము చేయుచున్నవి." అని బర్మాలో జపానువారు ప్రారంభించిన తిరుగుదాడిని గురించి లండను టైమ్సుపత్రిక సంపాదకీయములో వ్యాఖ్యానము చేసెను.

జలాంతర్గాంల ఉపద్రవం యింకా ఉన్నది

స్మట్సు నేనాన్నిహెచ్చరిక

జోహాన్సెస్బర్గు, మార్చి 15:—

సముద్రాలలో జరిగే యుద్ధము ముగిసేందుకు ఎక్కువకాలం పట్టదనిన్నీ, అది ముగిసిన వెంటనే అన్నిరంగాలలో మిత్రమండలి విజయములు సంపూర్ణముగా చేకూరగలదనియు జనరలు స్మట్సుగారు నాకాని ధికి విరాళములు కోరుతూ బ్రాడ్కాస్టులో విన్నవించిరి.

జలాంతర్గాముల ఉపద్రవం మాత్రం యింకా ఎక్కువగడేసేయున్నదనియు, దక్షిణాఫ్రికావారులకు వచ్చిపోయే నావలు గూర్చి సమాచారం తెలిసేలాగున అజాగ్రత్తతో మాటలు పలుకరాదనియు వారు హెచ్చరించిరి. ఇపుడు కొద్దిగానే మిత్రనావలు ముంచబడుచున్నవనియు, జలాంతర్గాములు మాత్రము ఎక్కువ నాశమొనర్చుచున్నదనియు వారు చెప్పిరి.

నాకారక్షణం అనేదే లేకపోతే దక్షిణాఫ్రికాస్థితి చాలా ఉపద్రవకరముగా నుండునని రి.

హెచ్చరిక

ఇందుమూలముగా మంగళగిరిలో శ్రీ లక్ష్మీనృసింహస్వామికి జరుగనున్న బ్రహ్మోత్సవమునకు రావలసిన యాత్రికులకు తెలియజేయునదేమన, మంగళగిరి చుట్టుప్రక్కల కలరా, మశూచిజాడ్యములున్నవి. కాబట్టి ఈ ఉత్సవమునకు వచ్చుటవలన గలుగగల అపాయమునుగురించి యాత్రికులకు హెచ్చరిక చేయవలసినది. ఈ రెండు జాడ్యములు సోకకుండ తమ్మును కాపాడుకొను ఏర్పాట్లు ముందుగనే చేసికొనవలసినదని యాత్రికులకు సలహా ఇవ్వడమైనది.

(సం.) షేక్ షరీఫ్,
స్పెషల్ ఆఫీసరు,
పంచాయతీబోర్డు, మంగళగిరి.

నోటీసు

మద్రాసు సిటీ సివిల్ కోర్టు
ఒ. ఎస్. నెం. 9 ఆఫ్ 1943
వాది:—టి. సీనయ్యచెట్టి.
ప్రతివాదులు:— 1. టి. మునుస్వామి చెట్టి, 2. టి. ఆదికేశవులుచెట్టి.
• 1-వ ప్రతివాది టి. మునిస్వామిచెట్టి గారికి, నెం. 40, యెలిషెంటు గేటువీధి, జార్జిటౌను, మద్రాసు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ఈపై పేరుగల వాది, తాను మద్రాసు సావుకారుపేట, నెం. 18/- రామన్నన్ రోడ్డు లేక వీధియందు చేయుచున్న పాత గోతాముల వ్యాపారములో గాని జాయల్సు, రొక్కములో గాని మీ కట్టిహక్కు గాని పైటిల్ గాని లేక ఇన్టరెస్టు గాని లేదని డిక్లరేషను పాండుటకు మీపై దావా వేసినందున ది 1943 సం॥ మార్చి 22-వ తేదీన ఉదయం గం॥ 11 కు అడిషనల్ సిక్ సివిల్ జడ్జిగారి సమక్షమున మీరు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమున దావా విచారింపబడి, నిర్ధారణ చేయబడును.

ఎన్. కె. మోహనరంగపిళ్లై,
ఎం. వి. గోపాలరత్నం,
వాది తరఫు అడ్వకేట్లు.

టాయర్ బెల్టింగులు

సహకారపద్ధతులపైన పనిచేయుటకు జమను కొనగోలుదారులు కావలెను మంచిమరతులు యివ్వబడును. ఇంగ్లీషులో వ్రాయుడు. SAROJ INDUSTRIAL COMPANY, ALLEPPEY.

ఉచితము

నెలకు రు 775 లు గణించుకొనండి

మీరు నెలకు రు 775 లు సంపాదించుకోవాలంటే మీరు రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీ తీసుకోండి. 6 తులాల ఫ్రెంచి గోల్డు, ఒకజత ఫ్యాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, ప్రతి రకం ఉంగరాలు రెండు, శాంపిల్సుకు పంపబడును. ఉచితం: అభరణాలపూర్తి కాటలాగు, ఏజన్సీమరతులు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

గర్భ నివారణకు, దంపతి-సభ, హాని లేనిందా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపులకు రు. 4-4-0. కాలానికముగా 6 మాసములకు రు. 1/4.
బహిష్టు స్రావము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిస్రావము. వెల రు. 2/5/- కాంట్రాక్టు కూడ తీసికొనబడును.
మదనవిలాస రసాయనాన్ని సేవిస్తే, నరాల బలహీనత కలవారికి కొత్తరక్తం పట్టి, మంచిదూపనం చేయుచున్నది. వెల రు 2/- పోస్టేజి అ. 9
రిజిస్టర్డు మార్కు- రక్షణపత్రము దొరుకును.
బాబులు లిస్టులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpalguri)
Branch:70, CORNWALLIS ST., Calcutta.

బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇండియాలో స్థాపితం)

పూరి, సఖిగోపాల్, భువనేశ్వర్‌లలో డోల్ జాతర.

ముఖ్యదినము-1943 సం॥ మార్చి 21-వ తేదీ

ప్రస్తుత యుద్ధపరిస్థితులవలనను, రైళ్ల సర్వీసు తగ్గింపబడినందువలనను పూరి, సఖిగోపాల్, భువనేశ్వర్‌లలో, 1943 సం॥ మార్చి 16-వ తేదీ లగాయతు 28-వ తేదీ వరకు జరుగనున్న డోల్ జాతర పండుగకు పోవు యాత్రికులకు, బి. ఎన్. రైల్వేవారు రైళ్లవివరములను ఏర్పరుపజాలరు. సూచనగా [illegible] రైళ్లలోనందు స్థలమునకు సరిపోయునట్టి [illegible] జారీ చేయవలసి యున్నది. కాబట్టి లేమంచికొరకే యెవ్వరూ పూరీ, సఖిగోపాల్, భువనేశ్వర్‌లకు ప్రయాణంచేయయత్నించవద్దని యిందుమూలముగా ప్రజలకు హెచ్చరించడమైనది.

కమ్యర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గుణ శు॥ ఏకాదశి
1943 సం॥ మార్చి 17 బుధవారం
బు॥ ఏ రా 10-15 పుష్య రా 1-15 వర్జ్యం ఉ 7-25 మొ 9-11 కు.
శు॥ ద్వాదశి మార్చి 18 గురువారం
సు॥ శ్వా రా 12-15 ఆర్ద్రా రా 3-38 వర్జ్యం ప 3-17 మొ 5-3 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున శు॥ దశమి
మంగళవారము

రష్యాయుద్ధము

రష్యాలో వసంత ఋతువు ప్రారంభమగుటతో, ఉభయ పక్షముల యుద్ధవ్యూహములును గూడ ఒక్కమారుగా మారినవి. దక్షిణ రంగములయందింతవరకును అదుపుతమగు విజయయాత్ర సాగించుచున్న సోవియటు సేనలు తాత్కాలికముగ నచట తమ పురోగమనమును నిలిపి, మాస్కో రంగమున, శత్రులపై విజృంభించుటకు ప్రారంభించినవి. ఇంతవరకును, ఈ సోవియటుదాడి, చాలవిజయవంతముగనే సాగుచున్నది. 1941 సంవత్సరాంతమున కీరంగమున జర్మనుసేనలు మాస్కో నగరమును సమీపించి, రే పో మా పో, ఆ నగరమును ఆక్రమించు కొనునటుల గన్పించెను. కాని, రష్యను వీరుల ధైర్య సాహసముల వలనను, అపూర్వమగు త్యాగము వలనను, వజ్రసంకల్పమువలనను, ఆ శీతకాలమునే, 50 మైళ్ల వరకును శత్రులవెనుకకు కొట్టి, మాస్కోనగరమున కుపద్రవమును తాత్కాలికముగ తొలగించుకొనిరి.

కాని, మాస్కోకు కొలది మైళ్లలోనే ఉత్తరమునుండి దక్షిణమువరకును పడమటి దిశను అర్ధచంద్రాకారముగ నున్న కోటలన్నియు శత్రువు స్వాధీనమునందున్నంతవరకు మాస్కోనగరమునకు ప్రమాదము పూర్తిగ తొలగినదని చెప్పుటకు వీలులేకపోయెను. ఈ శత్రుదుర్గశ్రేణి కంతకును, వెనుకనున్న స్మాలెన్‌స్కు నగరమును, ప్రధాన కేంద్రముగ జర్మనుసేనాను లుపయోగించుకొనుచున్నారు. వియాస్మానగరము, స్మాలెన్‌స్కునకు అగ్రభాగమున గల రక్షణదుర్గముగ నుపకరించుచుండెను. రష్యను సేనలు గడచిన నెలరోజులలో నీ శత్రుదుర్గశ్రేణి నంతను శిథిలమొనర్చి ఆక్రమించుకొనుటయె గాక, వియాస్మానగరమును గూడ స్వాధీనపరచుకొనిరి. రష్యను సేన లిపుడీప్రాంతమున, తూర్పు, దక్షిణ ఉత్తరదిశల నుండి స్మాలెన్‌స్కుపై సన్నగ కవియుచున్నవి. ఈ రంగమున నింతవరకును శత్రువు ఉపసంహరించుకొనుచున్నను, ఇక మీద స్మాలెన్‌స్కువద్ద నిలచి ప్రతిఘటింపవచ్చును. ఆ నగరముచుట్టును, జర్మనులు కొన్ని మైళ్లవరకును శత్రుల నిరోధించుటకు అనేక దుర్గప్రాకారముల నిర్మించుకొనియుండిరి. నే డవి శత్రుల కుపయోగపడవచ్చును. కాని స్మాలెన్‌స్కును సోవియటు సేనలు స్వాధీన పరచుకొన గలుగునెడల మాత్రము, మధ్యరంగమునం దంతను శత్రుల స్థితి దుర్బలమై పడమట పోలండు సరిహద్దుల వరకును ఉత్తరమున బాల్టికు రాష్ట్రములవరకును గూడ ఉపసంహరించు కొనవలసిన పరిస్థితు లేర్పడును.

ఈ సమయముననే, జర్మను సేనలు దక్షిణరంగమున, ఇంతవరకు సాగించుకొనుచున్న ఉపసంహరణమును ముగించుకొని, ఈసేనలు కుడివైపుకు తిరుగుదాడిని ప్రారంభించినవి. దీని ఫలితముగ రష్యను సేనలు డానెట్జునదికి పడమటివైపున ప్రధానమగు లోజోవయా, పావ్లోగ్రాడ్ మొదలగు పట్టణములను ఖాళీచేసి డానెట్జునదీతీరమున కుపసంహరించుకొనవలసి వచ్చినది. శత్రువుల ఒత్తిడిచే నిపుడు రష్యను సేనలు ఖార్కోవ్ నగరమును గూడ ఖాళీ చేయవలసి వచ్చెను. ఈ నగరము శత్రువుల స్వాధీనమునన్నచో, డానెట్జు దక్షిణభాగమునకును, డానెట్జు — డాన్‌నదుల మధ్య ప్రాంతమునకును, సేనలపంపి తిరిగి ఆక్రమించుకొనుటకు ప్రయత్నించుట వారికి సులభమగును. రష్యనుసేనల సప్లయిమార్గములకు గూడ చిక్కు లేర్పడును. అందుచేతనిది సోవియటు సేనలకు, దెబ్బయేయనుటకు సందియము లేదు.

కాని ఈపురోగమనమును, హిట్లరెటుల నుపయోగించుకొనునో, అపుడే చెప్పుట కష్టము. వెనుకటి వసంతారంభమున గూడ శత్రువులీ ఖార్కోవు నగరము నుండియే దండయాత్రను సాగించి, డాన్‌నదీప్రాంతమునే గాక, వాల్గానదీతీరమున గల స్టాలిన్‌గ్రాడ్ నగరము వరకును చొచ్చుకొని వెళ్లిరి. కాకేసియాను ఆక్రమించి, అచటి నూనెగనుల స్వాధీనపరచుకొనవలెనను ఆశలు నాజీనాయకుల కింకను ఏమాత్ర మున్నను, మరల వాల్గానదివరకును ఆక్రమించుకొనకతప్పదు. లేనిచో, కాకేసియాపైకి పంపబడు శత్రుసేనలు, ఉత్తరపార్శ్వమునుండి, సోవియటు వాడులకు గురి కావలసివచ్చును. రష్యను సేనలు, శీతకాలపు విజయయాత్రచే ఇపుడు అలసి యుండుట సహజము. తామీ సమయమున కొత్తసేనల దెచ్చి దాడిని సాగించినయెడల, తక్కువ ప్రయాసతో చొచ్చుకొని పోవచ్చునని శత్రులు తలంపవచ్చును. కాని, ఈ లోపున, బ్రిటను అమెరికా ప్రభుత్వములు ఐరోపా పడమటి తీరమున గాని, దక్షిణతీరమున గాని సేనల దింపి కొత్తయుద్ధరంగముల ప్రారంభించుచో మాత్రము, హిట్లరు, రష్యాయందు తిరుగుదాడుల ఆశల పూర్తిగ వదలుకొనవలసి యుండును. అందుచేతనే, సోవియటు నాయకులు, "రెండవ రంగము"ను వెంటనే ప్రారంభింపవలెనని బ్రిటను అమెరికా ప్రభుత్వములను ఒత్తిడి చేయుచున్నారు. రష్యాయం దీవత్సరము యుద్ధవ్యూహములే గాక, సంగ్రామపు తుది ఫలితములుగూడ, మిత్రరాజ్యము లీ వేసవియందు ఐరోపాలో కొత్త యుద్ధరంగముల ప్రారంభింప గల్గుటపైననే చాల వరకు ఆధారపడి యుండును.

మదరాసులో కట్టెలవిక్రయం లైసెన్సు

మదరాసు, మార్చి 15:—

మదరాసు నగరంలో కట్టల విక్రయదారు లందరికి లైసెన్సు ఉండాలని కలక్టరుగారు నిర్ణయించిరి. వర్తకులు ఏప్రిలు 1 వ తేదీనుండి లైసెన్సు తీసుకోనిది విక్రయింపరాదు. ఇందువలన అందరికి, సరిగా వంటకు లభించేటట్లు కంట్రోలు ధర అమలు జరుపుటకు వీలుండునని యు దలంచి యిట్లు నిర్ణయించిరి.

కట్టెల వర్తకులు నిన్న సాయంకాల మేయరు కలెక్టరువద్దకు రాయబారం పంపి, యిదివరకు తమకు పరకు సప్లయి చేస్తున్న కట్టెల కమిషను ఏజెంట్లు తామే స్వయంగా కాల్వఒడ్డున అమ్మకొనుచు, తమకు పరకు యివ్వకుండా యున్నారని తెలిపిరి. కమిషను ఏజెంటులకు గూడ లైసెన్సు విధించెదననియు, నగరములో లైసెన్సు గల్గిన విక్రేతలు 80 నుండి 100 మంది వరకు నుందురనియు కలెక్టరుగారు తెలిపిరి.

ఆహారపదార్థముల సప్లయిల సమీకరణ

ప్రాంతీయ కమిషనరులను నియమించుట

ఢిల్లీ, మార్చి 15:—

ఇండియా ప్రభుత్వమువారిటుల ప్రకటించిరి.

"దేశమునందంతటా అన్ని రాష్ట్రములలోను అన్ని సంస్థానములలోను ఆహారపదార్థముల సప్లయిలను పరిపాలించుటకు చాలామందిపుడు కమిషనరులను నియమించుటకు నిశ్చయించబడెను. ఢిల్లీలో ఫిబ్రవరి నెలాఖరున భారతపు కాన్ఫరెన్సు జరిగినది ఆసభవారు చేసిన సూచనలవలననే యిటుల నిశ్చయించబడెను. ఇండియా అరుప్రాంతములుగా విభజించబడును. వీటిలో పుడు కమిషనరులు నియమించబడుదురు. ప్రతి కమిషనరును కొన్ని రాష్ట్రములమీదను, కొన్ని సంస్థానములమీదను పరిశీలనాధికారమును కలిగియుండును. ఆరు నెలలనుండి అనేక చిక్కులవలన ఆహారపదార్థములు అన్ని ప్రాంతములకును నిరాటంకముగా పంపబడుటలేదు. ఇటుపైని యీనిరోధములను తొలగించవలెననియే యిండియా దొరతనమువారు కోరుచున్నారు. అన్నిరాష్ట్రములలోను సంస్థానములలోనుకూడా యిండియా దొరతనమువారు నిర్ణయించినపద్ధతి ప్రకారమే పనులు జరుగునట్లు యీ కమిషనరులు చూచుచుందురు. ఆహారసమస్య అఖిలభారతసమస్యయే అయియున్నది.

సంఘములో అధికమైన గౌరవమును అనుభవమును కలవారినే కమిషనరులనుగా నియమించెదరు. త్వరలోనే వీరిపేర్లు ప్రకటించబడును. పీరందరును వెంటనే ఢిల్లీకి వచ్చి యిండియా ప్రభుత్వము వారి ఆహారశాఖవారి వలనను యితరశాఖల వారివలనను వివరముల నన్నిటిని తెలుసుకొందురు. తరువాత ఆయా ప్రాంతముల ప్రభుత్వములతో నాలోచించెదరు. మూడు వారముల పిమ్మట వీరు మరల ఢిల్లీ వచ్చెదరు. ఏప్రిలు నెలాఖరున ఢిల్లీలో మరల సభ జరుగును. నేడు ఢిల్లీలో విలేఖరుల సభలో యిండియా దొరతనమువారి పుడు అడ్వయిజరు విగరుగా రిటుల తెలిపిరి.

"మొత్తమువీద చూచినచో యిండియాలో బియ్యమునకు గాని గోధుమలకుగాని నిజమైన కరువు లేనే లేదు. గనుక వీటిని సరించి ప్రజలాందోళనపడుట అనవసరము. కొన్ని పట్టణములలో యెల్లప్పుడును బియ్యము అన్ని కలిసి తినుటకు అలవాటుపడిన వారు ప్రస్తుతము బియ్యమునకు బదులుగా జొన్న (మిచ్చెటు) అన్నమును తినవలసిన అవసరము కలుగవచ్చును. జొన్నలు మొదలైనవి విస్తారముగా పండునని తెలిసినది. ఇది పండినచో బియ్యము వాడుక హెచ్చుగానున్న ప్రాంతములలో యిబ్బంది తొలగగలదు. దేశములో గోదుమలు పంటకూడా చాలా సంతృప్తికరముగానే వున్నది."

యూరోపియనుల నియమింతురు

ఢిల్లీ, మార్చి 15:—

ఇండియా దొరతనమువారు ఆరుమందిని పుడుకమిషనరులుగా నియమించెదరు. ఈ ఆరుస్థానములకును యూరోపియనులు ఆఫీసరులనే నియమించెదరుగాని భారతీయులను నియమించరనియును వీటిలో మూడుస్థానములకు మిలిటరీ ఆఫీసరులను నియమించెదరనియును తెలిసినది.

దొరతనమువారీయే జెంట్లద్వారా ఆహారపదార్థములను కొనుటకు 75 కోట్ల రూపాయలను వ్యయపరచెదరని యిటీవల భారత అసెంబ్లీ సభలో ఆర్థిక సభ్యుడు చెప్పెను, గాని మొత్తముమీద 100 కోటికు మించుననియే తెలిసినట్టు 'హిందూ' పత్రిక న్యూఢిల్లీ విలేఖరి వ్రాయుచున్నాడు.

సయిన్సు యింస్టిట్యూటు తగాదా

అధికారుల ప్రకటన

బెంగుళూరు, మార్చి 15:—

బెంగుళూరులోనున్న యిండియను సయిన్సు యింస్టిట్యూటు అధికారు లిటుల ప్రకటించిరి. "ఈ యింస్టిట్యూటులోని విద్యార్థుల కందరికిని వక్కటి భోజనశాలను యేర్పరుచుటకు అధికారులు నిశ్చయించిరి. ఇపుడీ భోజనశాలను వీరు కట్టిస్తున్నారు. ఇప్పటివరకును వేరువేరు భోజనశాలలున్నవి. యిటుపైనికూడా భోజనశాలలు వేరువేరుగానే వుండవలెనని కొంతమంది విద్యార్థులు చాలాగడబిడచేస్తున్నారు. కొత్త భోజనశాలను కట్టుచున్న పనివారి పనికికూడా వీరు ఆటంకమును కలుగజేసినట్లు తెలిసినది. ఏక భోజనశాలలోనే మేము భోజనముచేసెదము అని ప్రతి విద్యార్థియును వ్రాసియియ్యవలెను. ఇందుకు విద్యార్థులు అంగీకరించనిచో యిపుడున్న హాస్టలు త్వరలోనే మూసివేయబడును. అపుడు విద్యార్థులను వారి సంరక్షకులును వారి భోజనముల నిమిత్తము యేర్పాటులను చేసుకొనవలసియుండును అని మేము వీరి కందరికిని ముందుగానే తెలియజేయుచున్నాము."

అరెస్టులు - శిక్షలు

యిండ్లసోదాలు

నుడివాడ, మార్చి 15:—

నుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టరు ముగ్గురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఒక బన్సునిండా పోలీసు బంట్రోతులు సహాయంతో నిన్న ఉదయం ఆంధ్రపత్రిక, హిందూపత్రికల విలేఖరి శ్రీలక్కరాజు గోకర్ణేశ్వరరావుగారి యిల్లును సుమారు మూడు గంటలసేపు బీరక్షణ నిబంధన 126 క్రింద సోదాచేసి శ్రీమానికొండ సత్యనారాయణమూర్తి గ్రామసిన గ్రామస్వరాజ్య స్కీము రెండు తెలుగు ప్రతులను తీసికొనిపోయిరి. తరువాత వారు ఆంధ్రపత్రిక విలేఖరి శ్రీ. ఐ. ఆర్. కే. శాస్త్రిగారిని వెంటబెట్టుకొని పోయి జమీందింటకుర్రులో ఆతని గృహమును సోదా చేసిరి. ఆక్షేపణీయమైన వస్తువు యేదియును అక్కడ దొరకలేదు. పోలీసువారు మధ్యాహ్నము నుడివాడకు తిరిగివచ్చిరి. (స్వ. వి.)

బెజవాడలో సోదాలు

బెజవాడ, మార్చి 14:—

బెజవాడ గవర్నరుపేట ప్రకాశంరోడ్డులోవున్న డా॥ గాదిరాజు వెంకటేశ్వరరావుగారి ఇంటిలో నిషేధకరపత్రములు కలవని తలచి జిల్లా పోలీసు సూపర్నింటెండెంటుగారి వుత్తర్వుప్రకారం బెజవాడ సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరుగారు టౌను ఇన్‌స్పెక్టరుగారువచ్చి సోదాచూచిరి. ఏమీదొరకలేదు.

ఇచ్చటికి సామీప్యమునగల వుయ్యూరు గ్రామమందు ఆరిగపూడి వెంకట్రామచౌదరిగారి ఇంటినికూడా జిల్లా పోలీసు సూపర్నింటెండెంటుగారి వుత్తర్వుప్రకారం కంకిపాటి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుగారు వెళ్లి సర్చిచేసిరనియు ఏమియు దొరకలేదనియు తెలియుచున్నది. (స్వ. వి.)

శ్రీ. కె. కృష్ణమాచారిగారి యింటిసోదా

హిందూపురము, మార్చి 14:—

మహాత్మాగాంధీగారు ఉపవాస వ్రతమును బూనినపుడు శ్రీవారిని దర్శింపను ఉపవాసముతో పూనాకు వెళ్లివచ్చిన శ్రీ. కె. కృష్ణమాచారిగారి గృహమును నిన్నటిరోజు స్థానిక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లతోను తక్కిన పోలీసు సిబ్బందితోను సాయంకాలము 6 గంటలకు చాల బ్రొద్దుసోదాచేసిరి. ఏలాటి నిషేధకరపత్రములుగాని దొరకలేదు. (స్వ. వి.)

ధర్మవరములో

ధర్మవరము, మార్చి 14:—

నిన్న సాయంకాల మీ యూరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబు ఇన్‌స్పెక్టరును పోలీసు బందోబస్తుతో వచ్చి ఆంధ్రపత్రికా విలేఖరి యింటిని పరిశీలించిరి. కాని అనుమానింపదగిన దేమియు దొరకలేదని యిరువురు పౌరుగువారి సాక్ష్యములతో కూడ వ్రాసికొనిపోయిరి. (స్వ. వి.)

నిడుబ్రోలులో

మార్చి 14:— ఈ రోజున పొన్నూరు పోలీసువారు గుంటూరుజిల్లా పోలీసుసూపరెంటెండెంటుగారి ఆర్డరు వారంటు ప్రకారం ఆంధ్రపత్రిక ఏజంటు అగు గమలి సూర్యనారాయణగారియిల్లు, ఆంధ్రపత్రికా విలేఖరి సీతారామయ్యగారి యిల్లు సర్చిచేసినారు. వుభయులవద్ద ఆక్షేపణకరమైన పత్రములు వగైరా యేమి దొరకలేదు. (స్వ. వి)

రేవల్లెలో

మార్చి 14:— శ్రీ కాంధారి సీతారామయ్యగారు (జర్నలిస్టు) ఇల్లును నిన్న సాయంత్రమువరకు రేపల్లె పోలీసువారు ఇండియా డిఫెన్సుయాక్టుక్రింద సర్చిచేసి కాంగ్రెసు ప్రాథమిక ఫారములు పుస్తకములు మరికొన్ని కాగితములు తీసుకొని వెళ్లినారు. (స్వ. వి.)

అవనిగడ్డలో సోదా

అవనిగడ్డ మార్చి 15:—

బందరు సి. ఐ. డి. పోలీసువారు నిన్న చిరువోలు రాధాకృష్ణయ్యగారి ఖాదీస్టోర్సును సోదా చేసినారు. సోదాకు పూర్వము వారంటు చూపించి కాంగ్రెసు బులిటెన్ గాని, అక్రమ ప్రచురణములు యేమైనా వున్నవా యని పోలీసువారు అడిగి, లేదన్న మీదట సోదాచేసి యేమియు దొరకనందున తిరిగి వెళ్లిరి. (స్వ. వి.)

నరసాపురంలో

నరసాపురం, మార్చి 15:—

నిన్న మధ్యాహ్నము ఆంధ్రపత్రికా విలేఖరి యగు అద్దంకి బిందు మాధవరావుగారి యింటిని వారంటుపైన పోలీసువారు సోదా చేసిరి. అక్రమ పత్రము లేమీ దొరకలేదు. ఇవక అనగా 5, 6 సంవత్సరముల క్రిందట ఎమ్. ఎన్. రాయసితిగారు ఆంధ్రదేశ సంచారము చేసినప్పుడు యిచ్చట ఆపెతో గూడి కొందరు పురజనులు కలిసి కూర్చుని తీయించుకొన్న గ్రూప్‌ఫోటో ఒకటి పాత కాగితములలో దొరికినది. దానిని పోలీసువారు తీసుకువెళ్లిరి. (స్వ. వి.)

కొవ్వూరులో

కొవ్వూరు, మార్చి 15:—

కొవ్వూరులో ఆంధ్రపత్రిక, హిందూపత్రికలయొక్క విలేఖరి అగు శ్రీ వెంకట్రామశర్మగారుంటున్న వారి తల్లిగారి గృహమును నిన్న కొవ్వూరుసబ్‌ఇన్‌స్పెక్టరుగా వైన శ్రీ మాత్యూస్ గారిచే సోదాచేయబడెను. ఎవ్విధమైన నిషిద్ధ వాఙ్మయమును దొరకలేదు. పోలీసువారు ఒక్క భగత్సింగు ఫోటో కాపీని మాత్రము తీసుకువెళ్లిరి. (స్వ. వి.)

నందమూరులో

మార్చి 15:— కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ మెంబరున్నూ, కృష్ణాజిల్లాబోర్డు మాజీ కాంగ్రెసు మెంబరున్నూ అయిన శ్రీ దుర్కిపాటి నాగేశ్వరరావుగారి ఇంటిని 14 వ తేదీన బందరు తాలూకా సర్కిలు ఇనస్పెక్టరుగారు ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లతోను సిబ్బందితోనువచ్చి సోదాచేసి యున్నారు. ఏవిధమైన రికార్డు దొరకనందున వెళ్లిపోయిరి. (స్వ. వి.)

తాడేపల్లి గూడెంలో

తాడేపల్లిగూడెం, మార్చి 15:- ఈ గ్రామమునందలి పత్రికా విలేఖరియగు గజపతిరాయ వర్మగారి గృహమును, పోలీసు సబిన్‌స్పెక్టరు సి. ఎస్. ప్రకాశరావుగారు నిన్నటిదినం, సోదాచూచిరి. కాని అక్రమ పత్రము లేమియు దొరకలేదు. (ఒ. వి.)

నర్సారావుపేట

నర్సారావుపేట, మార్చి 15:—

నిన్నటిదినం పోలీసువారు స్థానిక హిందు ఆంధ్రపత్రికల యేజంటు, విలేఖరి గారగు శ్రీ పాటిమల్ల స్వామినాయుడుగారి ఆఫీసుయామును సోదాచూడగా నిషేధకరమగు కాగితములు యేవియును దొరకలేదు. (స్వ. వి.)

తెనాలిలో సోదా

తెనాలి, మార్చి 14:—

తెనాలిలో ఆంధ్రపత్రికా విలేఖరి శ్రీ నడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారున్న అద్దె యింటిలోని గదిని నిన్నటి సాయంకాలం తెనాలి టవున్ సబిన్‌స్పెక్టరు జె. కోటిలింగంనాయుడు స్పెషల్‌డ్యూటి సబిన్‌స్పెక్టరు యం. భవాని హెడ్‌కానిస్టేబిల్ గార్లు సోదా గావించిరి. కాని నిషేధము లేవియును దొరకలేదు. (స్వ. వి.)

శ్రీ గోళ్లమూడి పిచ్చయ్యగారికి 6 మాసముల కఠినశిక్ష

తెనాలి, మార్చి 14:—

తెనాలితాలూకా వడ్లమూడి వాస్తవ్యులు శ్రీ గోళ్లమూడి పిచ్చయ్యగారు స్వాతంత్ర్య దినోత్సవమునాడు జాతీయ పతాకోత్సవము గావించిరని తెనాలి సబ్‌మేజస్ట్రేటుగారు శ్రీ పిచ్చయ్యగారికి 6 మాసముల కఠినశిక్ష విధించిరి.

శ్రీ ముమ్మనేని కోదండరామయ్యగారి అరెస్టు

తెనాలి రైల్వేకేసులో, ముద్దాయిగా చేర్చబడి నాటినుండి నేటివరకు కనపించకుండా వున్న శ్రీ ముమ్మనేని కోదండరామయ్యగారిని నిన్నటిరోజున తెనాలి పోలీసువారు బెజవాడలో అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలులో రిమాండులోనుంచిరి.

తూములూరులో చరాస్తి జప్తు

తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో గాంధిజయంతి సందర్భంలో జాతీయ పతాకోత్సవము గావించిన శ్రీ బొమ్మారెడ్డి రామిరెడ్డిగారు కనపించనందున వారి తాలూకు చరాస్తిని దుగ్గిరాల పోలీసువారు జప్తుగావించిరి. (స్వ. వి.)

పరరాష్ట్రాలు

శ్రీమతి విజయలక్ష్మిగారి పెరోలుగడువును హెచ్చించుట

అలహాబాదు, మార్చి 15:—

శ్రీమతి విజయలక్ష్మి పండిటు గారి పెరోలుగడువు యేప్రిలు నెల 5వ తేదీవరకును హెచ్చించబడెను.

జరింఖానుగారిని మరల అరెస్టుచేయుట

పెషావరు, మార్చి 15:—

సరిహద్దు రాష్ట్రములలోని అసెంబ్లీ సభ్యుడు జరింఖానుగారిని పోలీసువారు నేడెక్కడ మరల అరెస్టుచేసిరి.

నెర్చిలైటు పత్రికమీద ఆంక్షలొలగించుట

పాట్నా, మార్చి 15:—

బీహారు దొరతనమువారు నేడు యిటుల ప్రకటించిరి:—

పాట్నాలో నెర్చిలైటు అనేపత్రికమీద బీహారుదొరతనమునా రిదివరకు ఆంక్షలేసిరి. అందువలన ఆ పత్రిక 1942 ఆగస్టు నెలనుండి యసు వెలువడుటలేదు. ఇపుడీ ఆంక్షలొలగించబడెను.

బెల్గాంనగరములో ఆర్గురినిఅరెస్టుచేసిరి.

ఖానాపూరు తాలూకాలో ఊరేగింపు జరిగినందుకు 4 గురికి చెరి రు 50 జుర్మానా వేయబడెను. వీరు జుర్మానాను చెల్లించనిచో చెరి రెండు నెలలు కఠినశిక్ష అనుభవించవలెను.

స్థానిక వార్తలు

మదరాసు, మార్చి 16:—

డి. ఇ. సి. క్రాలీగారు ఐ. సి. ఎస్. శ్రీకాకుళం సబుకలక్టరు మార్చి 29 వ తేదీనుండి ఒకనెల సెలకొసంగబడిరి.

నెల్లూరుజిల్లాలో అల్లూరు పంచాయతీబోర్డు ఏప్రిలు 6 వ తేదీనుండి యింకో మూడునెలలవరకు రద్దుచేయబడి యుండునని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసిరి.

కాగితం వర్తకులు

మదరాసు కాగితం వర్తకుల సంఘం తరఫున అధ్యక్షుడును, రాయబారవర్గ సభ్యులును నేడు (15 తేది) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని చూచి, కాగితం స్టాకు పట్టీలు సెలసెలకు దాఖలు చేయాలని గావింపబడిన ఉత్తరువువలన తమకు కలిగిన యిబ్బందులను గూర్చి విన్నవించి, యెక్కువ వ్యవధి కోరిరి.

బ్యాంకరు హత్యకేసు

దేవకోట బ్యాంకరు శ్రీ లక్ష్మణన్ చెట్టియార్ హత్యకేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు ఉద్యోగులు నిన్న తిరువిశా పట్లలో సమావేశమై యికమీదట జరుగవలసినచర్యను చర్చించిరి.

కొత్త అడ్వకేట్లు

శ్రీయుతులు యం. వెంకటేశ్వరులు బి. కామరాజు, ఇ. సుబ్రహ్మణ్యం, యం. అనంతయ్య శెట్టిగార్లు యీ వారాళ ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావుగార్ల ఎదుట కొత్త అడ్వకేట్లుగా పట్టాలు దాఖలు చేసికొనిరి.

కట్టెలు ఎక్కువ ధరకు అమ్మినందుకు శిక్ష

చింతాద్రిపేటలో కట్టెల వర్తకుడు ఆరుగుగం అను నతనికి అతడు కట్టెలను ఎక్కువ ధరకు అమ్మినందుకు మూడు వారాల కఠిన శిక్షను మూడో రాజధాని మేజస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారు నేడు విధించిరి.

రాకపోకలు

పోస్టుమాస్టరు జనరలు డబ్ల్యూ. పి. మార్లిగారు టెలిగ్రాఫుల డైరెక్టరు ఏ. యస్. జేమ్సుగారు నిన్నరాత్రి క్యాలికట్టుకు, ది. బ. డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదల్యారుగారు కొయంబత్తూరుకు వెళ్లిరి.

డా॥ ఆర్. ఆదిశేషన్ గారు పబ్లికు హెల్తుడైరెక్టరు, బెంగ్లూరునుండి యీవారాళ ఉదయం చెన్నపురికి తిరిగివచ్చిరి.

పరిశ్రమల డైరెక్టరు అబ్బాస్ ఖలీలీగారు శ్రీ రామకృష్ణాగారు వాల్తేరునుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

సండే అబ్జర్వరు పత్రిక సంపాదకునిపై కేసు

ఏప్రిలు 7వ తేదీకి వాయిదావేయబడెను

సండే అబ్జర్వరు పత్రికా సంపాదకుడు శ్రీ పి. యం. బాలసుబ్రమణ్య మొదల్యారు కీపరు బక్కీరు హుసేను గార్లపై శ్రీ. సి. రాజగోపాలాచారిగారు దెచ్చిన పరువునష్టం కేసు విచారణ యీ వారాళ జరుగవలసియుండెను. ముద్దాయి శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు జబ్బుగానున్న కారణమున కోర్టుకు హాజరగుటకు అసమర్థుడుగా నున్నాడని తెలుపుతూ విచారణ వాయిదా వేయవలెనని పిటీషను దాఖలు చేయబడెను. అంతట ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారు కేసును ఏప్రిలు 7 వ తేదీకి వాయిదా వేసిరి.

చిట్టివలస కార్మికసంఘ ఉపాధ్యక్షుని అరెస్టు

విశాఖపట్నం, మార్చి 15:—

విశాఖపట్నం జిల్లా చిట్టివలస లేబర్ యూనియనుకు వైస్

రసాయనములు

కాస్టిక్ సోడ, కాస్టిక్ పొటాష్, సోడా యాషేట్, సోడా బైకార్బొనేట్, కర్పూరపుపొడుము (జపాన్), కార్బన్ బ్లాక్, పెర్ఫ్యూమెంటు తైలము, మెంథాల్ క్రిస్టల్, ప్రశస్తమైన కర్పూరతైలము, కర్పూర తైలమంతిలి మిస్టు, క్రియోసోట్ ఆయిల్, టర్కీ ఎర్రతైలం, యానిమొని ఆక్సైడ్, బొరాక్సు, యాసిడ్ యాసిటిక్ గ్లేసియల్ 99/100%, ఫార్మలిన్ హైడ్, సోడియొక్క హైడ్రో సల్ఫయిడ్, పొటాష్ ఐయొడైడ్, పొటాష్ క్లోరేట్, ఆర్సెనిక్ సూర్మము, కానిన్, సిట్రిక్ యాసిడ్, టార్టారిక్ యాసిడ్, జింక్ ఆక్సయిడ్, సోడియం సైనైడ్, బోరిక్ యాసిడ్, సలిసిలిక్ యాసిడ్, సోడియం సల్ఫేడ్, సోడా సలిసిల్స్, బేరియం కార్బొనేట్, రెడ్ లెడ్, కాంబ్లిక్ యాసిడ్ (గ్రునము, క్రిస్టల్) టిటానియం ఆక్సయిడ్, వైట్ లెడ్ 99/100%, జ్వైనెక్ సల్ఫేట్, సోడా సల్ఫైట్, ఎల్లో క్రిస్టల్ పొటాష్, గ్లిసరిన్, ఆస్పిరిన్, తైమాల్ క్రిస్టల్ మొదలైన అన్ని రకాల రసాయనములకు, "పుక్క" మార్కు, "రెండు గొడ్డళ్ళ" మార్కు ఫినాయిల్‌కు మేము ఇంపోర్టర్లము, స్టాకిస్టులము, డీలర్లము.

SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phone—Cal. 6171—72 Telegram—"PADLOCK"

స్త్రీలకు కుసుమవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు

సుందరి సంజీవని

(ఎనుగ మార్కు)

వాడినచో అమోఘముగా పనిచేయబడును.

వెల:—నీసా 1-కి రూ. 1-2-0

మకరధ్వజ వటి

(బంగారు నిళితమైనది)

ఇంద్రియస్ఖలనము, స్వప్నస్ఖలనము, పుంస్త్వహీనత, వీర్యముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.

వెల:—30 మాత్రల నీసా ఒకటికి రూ. 4.

UNJHA PHARMACY

ఉంఝా ఫార్మసి

గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2,
పూనా సిటీ, ఉంఝా.

ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో.,
ట్రంక్ రోడ్, నెల్లూరు.

షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

సామాన్య రుగ్మతలు నెం. 4



ఇవి కారణములు కావచ్చును

శీతోష్ణస్థితిలో యే మాత్రపు కొద్ది మార్పుకలిగినా కూడా, జలుబు, దగ్గు, ఇన్‌ఫ్లూయన్జా,—యివి మిమ్మల్ని బాధించవచ్చు. జలుబుచేసిందీ అనగానే వెంటనే శ్రద్ధతీసికొనకపోతే పైన పేర్కొన్నవి యేవైనా సరే రొమ్ముపడిశానికి దారి తీయవచ్చు.

చికిత్స: దగ్గు, రొమ్ముపడిశము, కోరింత దగ్గు, పీనస, మొదలైన వాటి నన్నింటినీ పారద్రోలడానికి రియోసాల్ చాలా ప్రసిద్ధిగన్నది. అది ప్రసిద్ధ దేశీయమూలికలు,- కఫాన్ని పోగొట్టగల వస్తువులు, శ్వాసకాసములమీద పని చేయగల ఆధునిక రసాయన పదార్థములయొక్క మిశ్రణ. రియోసాల్‌లో రెండు రకాలు: ఒకటి సాధారణమైనది; రెండవది స్థాధారణమైన రియోసాల్‌తో—ద్రాక్షనుకు గ్రెయినులో 50వ వంతున నల్లమందుజేర్చినది. శ్వాస నాళములనుంచి కఫము వెలువడే సందర్భములో ఆపరిసరములలోని పలుచని పొరలమీదుగా వచ్చేటప్పుడు కలిగే బాధను తగ్గించి కఫము వృద్ధికాకుండా చేస్తుంది.

ఉబిరితిత్తులకు సోకే పడిశము, పీనస మొదలైనవి యెక్కువకాకుండా చేస్తుంది. క్షయలో వచ్చే—ఆకదిలించి పారవేసే దగ్గు, న్యుమోనియా, ప్లూరసీ,—వీటిని ఆపివేస్తుంది. పొంగు చూపిన తరువాత పిల్లలకువచ్చే కోరింతదగ్గును వృద్ధులను రాత్రులలో పీడించే పొడిదగ్గును, మాన్పుతుంది. రియోసాల్ ప్రతి కుటుంబమును లప్పక కొనవలసిన ఔషధ రాజము.

స్టాండర్డ్ ఫార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్

SPK 4, TG.

సిటీ స్టాకిస్టులు:—మెసర్సు ఎ. ఎస్. నాయగర్ అండు కో, 2 సుబ్రహ్మణ్యంపేటు, రత్నకొబజారు పి. టి. మద్రాసు.

భారతశాసనసభ

(1-వ పేజి తరువాయి)

పూర్తిగా యివ్వబడును, అని త్రివేదీగారు చెప్పిరి.

10 విమానదళములు

భారతదేశములో 10 విమానదళముల నేర్పరుతురని ఎసెంబ్లీలో 1941 సం॥ నవంబరులో ప్రకటన చేయబడియుండెను. ఈ దళ నిర్మాణము త్వరలోనే పూర్తి కానున్నది. నవీనమగు కొన్ని విమానము లిచివరకే మన కందినవి. ఇంకను కొన్ని రాగలవు. విమానముల కొరత యెప్పుడు లేదు. భూమిమీద పనిచేయు సుశిక్షితులగు టెక్నీషియనులు యెక్కువగా లేకున్నారు. 1943 సం॥ జూన్ నాటికి 7 దళములు పూర్తి యగును ఈ సంవత్సరాంతమున 10 దళములు పూర్తి యగును. అనగా యుద్ధప్రారంభమున భారతదేశములో నున్న విమానదళముల కంటె ప్రస్తుత విమానదళము 10 రెట్లు పెద్దదిగానుండును ఇదిగాక భారత సైమానికదళమును వృద్ధి చేయుటకు మరి రెండు స్కీములు ప్రారంభింపదలచుచున్నాము. (1) అనుభవము పొందుటకుగాను భారతసైమానిక దళములోని వారిని రాయల్ ఎయిర్‌ఫోర్సులో నియమింపదలచుచున్నాము. (2) బెలూన్ దళములను భారతీయుల వశము చేయదలచుచున్నాము. మార్చి 21 తేదీన ఒక భారత సైమానికదళమును ఢిల్లీ విమానాశ్రయమునకు రప్పించుచున్నాము. సభ్యులు దానిని స్వయముగా చూచి, విమానదళాభివృద్ధికై సైమానికులను, టెక్నీషియనులను ఆకర్షించు విషయమున ప్రభుత్వమువారికి సహాయము చేసెదరని ఆశించుచున్నాను.

సేనలో బ్రిటిష్ భారత అధికారులు

యుద్ధము ప్రారంభమైనప్పుడు సేనలో భారతీయులకంటె బ్రిటిష్‌వారు 5½ రెట్లుగా నుండిరి. భారత సైనికాధికారుల సంఖ్య క్రమముగా హెచ్చినది. 1942 సెప్టెంబరు 3 తేదీన బ్రిటిషు అధికారుల సంఖ్య భారతీయుల సంఖ్యకు 1½ రెట్లుగా నుండెను. 1940 సం॥ము సెప్టెంబరు 3 తేదీ లగాయతు బ్రిటిషు ఎమర్జెన్సీ కమిషన్డు ఆఫీసర్ల సంఖ్య 100 కి 350 వంతులు పెరుగగా ఇండియన్ ఎమర్జెన్సీ కమిషన్డు ఆఫీసర్ల సంఖ్య 100 కి 600 పెరిగినది.

భారతీయులను ఎమర్జెన్సీ కమిషన్డు ఆఫీసరులుగా నియమించుట కెంతేని యవకాశము కలదు. తగినవారు దొరకకపోవుటవల్ల యిబ్బందిగానున్నది. భారతీయులకు స్థిరమైన ఉద్యోగము లివ్వవలెనని నవ్రాయిగారు గావించిన సూచనకు అంగీకరింప వీలు లేదు. ఆర్థిక కారణములవల్లను, ఇతర కారణములవల్లను యుద్ధకాలమున కవసరమైన సేనలో స్థిరమైన ఉద్యోగము లొసంగ వీలు లేదు. భారత సైమానిక దళము కేవలము భారతదేశమునకు సంబంధించినది. బాగుగా తర్ఫీదైనవారు దొరకకపోవుటవల్ల దానిలో తాత్కాలికముగా కొద్దిమంది రాయల్ విమానదళాధికారులను నియమింపవలసివచ్చినది అని త్రివేదీగారు చెప్పిరి.

బ్రిటనులో బంగారు నిలువలు

సర్ ఎ. హోప్. గజ్నవీగారు: బ్రిటనులో భారతదేశముయొక్క బంగారు నిలువలను గూర్చి ప్రస్తావించుచు, అమెరికా, కెనడా, దక్షిణఆఫ్రికాలు తమ తమ దేశములలో బ్రిటిష్ ఆస్తులమూలకముగా తమకు రావలసిన సొమ్ము రాబట్టుకొనెననియు, లండనులో ఆ దేశములు పౌనులను నిలవచేయ లేదనియు చెప్పెను.

ఆర్థికసభ్యుడు: ఇప్పుడు కెనడా యేమి చేయుచున్నది.

గజ్నవీ: ఆర్జెంటైను పట్టుబట్టగా బంగారు గారంటీ క్లాజుకు బ్రిటను అంగీకరించెను.

ఆర్థికసభ్యుడు: అది యుద్ధమునకు పూర్వము.

గజ్నవీ: ఎప్పుడైన నేమి. మాకుగూడ అట్టి గారంటీ యొసంగుడు.

ఈ నిలువలను ఫించనులకు, పునర్నిర్మాణ నిధికి రుబారాచేయరాదు. స్థిరమైనఆస్తులను కొనవలెను, అని గజ్నవీగారు చెప్పిరి. రాబడి పన్ను వసూలు విషయమై ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతులను గజ్నవీగారు తీవ్రముగా విమర్శించి పన్ను చెల్లించు భారతీయులు తమకు యెంతధనముకలదో ప్రమాణముచేసి చెప్పవలసియున్నదనియు, ఐరోపీయుల విషయమై యిట్టిమరతు విధింపబడియుండలేదనియు ఇట్టి ప్రమాణముచేయుట న్యాయశాస్త్ర రీత్యా అవసరముకాదనియు చెప్పెను. దేశమును వ్యవసాయ ప్రధానమైన దేశముగా చేయవలెనని బ్రిటిష్ వర్తకులు గగ్గోలుపెట్టుచున్న విషయమై గజ్నవీగారు ప్రస్తావించి భారతదేశము తనక్షేమమునకై ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి కొనసాగించుకొన అధికారము కలిగియున్నదనియు, ఈ హక్కును భంగపరుప జూచునో భారతీయులు ప్రతిఘటింతురనియు చెప్పెను.

మహాత్ముని విడుదల చేయవలసినది

మహాత్ముని నిరశనదీక్ష విషయమై ప్రభుత్వమువా రవలంబించిన వైఖరివల్ల వివిధ రాజకీయ పక్షములకు, బ్రిటను భారతదేశములకు సమాధానము తుగుర్చు ఒక గొప్ప అవకాశము తప్పిపోయినది. ఇంతియగారు

సింధు అసెంబ్లీ సభ

ల్యాండు ఎలియనేషన్ బిల్లుకు హిందూ ప్రాతికూల్యము

కరాచీ, మార్చి 15:—

నేటితో సింధు అసెంబ్లీ బడ్జెటు సెషను పూర్తియైనది. లాండు అలియనేషను బిల్లు విషయములో అభిప్రాయభేదములు మిక్కిలి హెచ్చుగానుండినను యిది మొదటిసారి సభలో చదువబడి ఆమోదింపబడెను. దీనిమీద ప్రజల అభిప్రాయము తెలుసుకొనబడును. వడ్డీవ్యాపారుల బిల్లు కూడా మొదటిసారి చదువబడి ఆమోదింపబడెను. సింధు పోలీసు రైవలుదళము బిల్లుచట్టముగా చేయబడెను. ఈ దళము కొంతవరకు సైనికదళము (సెమీ మిలిటరీ) పద్ధతిని యేర్పరుపబడును.

లాండు అలియనేషను బిల్లును మంత్రి ఖానుబహదరు ఖుర్రూగా రుపపాదించిరి. నేడు అసెంబ్లీలో దీనిని గురించి తీవ్రమైన చర్చ జరిగినది.

"ఈ బిల్లువలన హిందువులకే అధికమైన నష్టము కలుగగలదు. దీనిని ముస్లిముల కొరకే ముస్లిము మంత్రులు ప్రవేశపెట్టిరి. సింధులో మొత్తము 10 లక్షలమంది హిందువున్నారు. ఈ బిల్లు చట్టమయినచో వీరిలో కనీసము 970000 మందికి జమీందార భూములమీద యిచ్చుకున్న హక్కు తొలగిపోవుట నిశ్చయము" అని ప్రతిపక్ష నాయకుడు నిచ్చలాసువజీరానీగారు సభలో తెలిపిరి.

"హిందువులకు మేలుచేయవలెనని యేమేనా చెల్లప్పడు నుకోరుచుందును. ఈ బిల్లువల్ల జమీందారులకందరికిని అధికమైన లాభము కలుగగలదు. అనేక లక్షల మంది వ్యవసాయదారులకుకూడా దీనివలన గొప్ప లాభము కలుగగలదు. వజీరానీగారి మాట నిలకడలేదు" అని ప్రధాన మంత్రి సర్ గులాము హుస్సేనుగారు తెలిపిరి.

"వడ్డీ వ్యాపారులు జమీందారులకు కొన్ని వందల రూపాయలను మాత్రమే బదులిచ్చెదరు. దానికి వడ్డీకి వడ్డీ పెంచి కొన్ని దోళ్ళయినపిమ్మట సివిలుకోర్టులలో దావా వేసి ఆ జమీందారుల సొత్తులనన్నిటిని కూడా వీరు వశపరచుకొందురు. ఈరీతిగా సింధులో పెక్కువందలమంది జమీందారులు తమ సొత్తుల నన్నిటినికూడా కోల్పోయిరి. ఈ బిల్లు ఆమోదించబడినచో జమీందారుల కందరికీకూడా రక్షణకలుగును" అని మంత్రి గజదరుగా రనిరి.

ఉద్యోగములలో ముస్లిముల ప్రాతినిధ్యము

న్యూఢిల్లీ, మార్చి 15:—

నేడు ఫైనాన్సుబిల్లుపై చర్చ జరిగినప్పుడు సప్లయి డిపార్టుమెంటులో మహమ్మదీయుల ప్రాతినిధ్యము విషయమై సదరు శాఖ కార్యదర్శి మాక్‌టీనుగా రీక్రింది ప్రకటన గావించిరి:—

సప్లయి డిపార్టుమెంటులో మహమ్మదీయుల సంఖ్య 100 కి 37 వంతులనుండి 12 వంతులవరకు తగ్గినను ఆరోపణ నిజము కాదు. బొంబాయిలో 27 మంది సమాస్తాలు కల ఒక కార్యాలయములో మాత్రము మహమ్మదీయుల సంఖ్య 37 వంతులనుండి 14.8 వంతులవరకు తగ్గెను. సమాస్తాలసంఖ్య శాఖలో 24 వంతులనుండి 20.6 వంతుల వరకు తగ్గెనను మొత్తముమీద 11 వంతులనుండి 14 వంతులవరకు పెరిగెను. ఉద్యోగీయులను నియమించు కమిటీలలో మహమ్మదీయులుగూడ నుండిరి. ఈసందర్భములలో డిపార్టుమెంటువారు బుద్ధిపూర్వకముగా మహమ్మదీయుల యెడల వివక్షణ జూపుచున్నారనుట న్యాయమా?

ఉత్పత్తిశాఖ నేర్పరుపవలెనని గ్రేడీ రాయబారవర్గమువారు నిశ్చితమగు సలహా గావించిరనుట యెంతమాత్రము నిజముకాదు గ్రేడీసూచనల ననుసరించి ప్రభుత్వమువారు 'వార్‌రిసోర్సెస్ కమిటీ' నేర్పరిచి నపుడు గ్రేడీగారు స్వయముగా సప్లయిశాఖ సభ్యునికి అభినందనములు తెలియజేసెను.

సింధులో మంత్రివర్గ బాండూపక్షము

కరాచీ, మార్చి 15:—

సింధు అసెంబ్లీలో సభ్యులుగా వున్న హిందువులు వ్యవసాయశాఖ మంత్రి రాయిసాహెబు గోకుల్దాస్ గారి నాయకత్వము కింద సింధులో కొత్తగా హిందూ మంత్రివర్గపక్షము నేర్పరచిరి. మరియొక హిందూ మంత్రియైన డాక్టరు హెమన్దాసుగారి నీ పక్షమునకు ఉపనాయకునిగా వీరు నియమించిరి. (ఆ. ప్రె.)

చాల పలుకుబడికల ముగ్గురు మహాశయులు రాజప్రతినిధి కార్యవర్గమునుండి రాజీనామా యిచ్చి ఇల్లిబాపుట గూడ తలస్థించెను. గాంధి మహాత్ముని విడుదల చేయకుండినచో, ఆయన తనజీవితమును సాంఘిక విశేషములను, బ్రిటను-ఇండియాలమధ్య నేర్పడిన విశేషములను తొలగించుటకు వినియోగింపియుండెడివాడు. ఐనను, ప్రస్తుతము దేశమును పరిపాలించువారిపై నాకు యెక్కువ విశ్వాసము లేకపోయినను, బ్రిటిష్‌ప్రజలు విశేషముతో ప్రవర్తింతురను నమ్మకముకలదు. బ్రిటను-భారతదేశములకు త్వరలో సమాధానము కుదురును నని ఆశించుచున్నాను అని గజ్నవీగారు చెప్పిరి.

సభ రేపటివరకు వాయిదా వేయబడెను.

ఫ్రెంచి ఐకమత్యమున కవకాశము

డీగాల్‌తో మాట్లాడుటకు జీరోనేనాని అంగీకారము

లండను, మార్చి 15:—

ఉత్తరాఫ్రికాకు ఫ్రెంచిహైకమిషనరగు జీరోనేనాని స్వతంత్ర ఫ్రెంచిపక్షనాయకులగు డీగాల్ గారితో తమ ఇరువురి మధ్య గల విభేదములను గురించి చర్చించి పరిష్కార మార్గమును ఆలోచించుటకు అంగీకారము తెలిపెను. డీగాల్ గారు తమను ఎప్పుడైనను కలసికొనవచ్చు నని వారి ప్రతినిధి యగు కొట్యూగారితో జీరోగారు చెప్పిరి. ఫ్రాన్సు విముక్తి మనస్సులో నుంచుకొన్నవారందరు ఏకముకావలసిన సమయ మాసన్నమైనదని రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"ఇటీవల జీరోగారు చేసినఉపన్యాసము చాలాసముఖముగానున్నది. వారికిని తమకును సిద్ధాంతములు ఆశయములు ఒక్కటేనని డీగాల్‌గారును చాటిరి. ఈ సిద్ధాంతములను వెంటనే అమలు జరుపవలెనని మాత్రమే డీగాల్‌గారు కోరుచున్నారు. ఇది చాలా న్యాయమైనకోరిక."

బెర్గెరెట్‌గారి రాజీనామా

బెర్గెరెట్ గారు తమపదవికి రాజీనామా యిచ్చిరి. డార్లనుగారి కాలమునందిన కొన్సిలుకుబదులు ఏర్పడిన యుద్ధసంఘమునకు వీరు కార్యదర్శులు. ఈ సంఘమునకు అధ్యక్షులు జీరోగారు.

చైనాయుద్ధం

జపానీయుల తిరోగమనం

చుంకింగ్, మార్చి 15:—

హాంకోకు పశ్చిమముగా యాంగ్‌ట్సినదీ ప్రాంతమున 8 జపానీయదళాలు తొందరగా వెనుకకు ఉపసంహరించుచున్నవని యీ రాత్రి చైనీయప్రకటన తెలిపెను. సుమారు 20 వేల జపానుసేనలు ఒకవారం క్రితం వదిని దాటెను. చైనీయులు తీవ్రప్రతిఘటన నొసగి శత్రుసేనలను వెనుక తరిమివేసిరి. జపానీయుల నదీమార్గపు రాకపోకలకు ఉపద్రవం కలిగించగల స్థానమును మళ్లీ చైనీయులు ఆక్రమించుకొనిరి. హునాను వాయవ్యమున కూడా చైనీయులు తమస్థావరములను బలపరుచుకొనిరి. హూనాపేరాష్ట్రంలో హాంకోకు పశ్చిమము అనేక మంచి స్థావరములను చైనీయులు తిరిగిపట్టుకొన్నట్లు రెండో ప్రకటన తెలిపెను.

ఉచితము

పెట్టుబడేమీ లేకుండానే, మీకు తీరికగా నున్నప్పుడు పనిచేసి సులభంగా రోజుకు రూ 10 లు సంపాదించుకోగలరు. రహస్య మేమీ లేదు. నేలకొలది లాభం పొందారు. శాంపిల్సుకోసం వ్రాసుకొనండి. పూర్తివివరాలు ఉచితం. F(2-82)

AMERICAN N. G. COMPANY,
Post Box No. 61 (A. P. M.) Lahore (India.)



కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

కావలివాళ్లు

కాన్వాయి దళము ముందుకు పోతూ ఉంటే మిత్రమండలివారి యుద్ధనౌకలు శత్రునౌకలూ, విమానాలూ, సబ్మరీనులూ రాకుండా చూస్తూ ఉంటవి. అవే మన సముద్ర మార్గాలకు కావలి. అవి మన దేశానికి అంతులేని యుద్ధ సామగ్రిని క్షేమంగా చేర్చుతవి.

మనముకూడా కావలివాళ్లమే. ప్రజల అంతరంగిక శత్రువైన దుర్వ్యయాన్ని మనం కనిపెట్టి ఉండాలి. మనము బజారులోకానే ప్రతిపస్తువూ యుద్ధసామగ్రే. గుడ్డా. రంగులూ. మేకులూ. కొయ్యా. తోళ్లూ—ఇవన్నీయుద్ధానికి విస్తారంగా కావలిసినవే. శత్రువులు మన సప్లయి నావలను ముంచగలిగినట్టే, వస్తు దుర్వ్యయంకూడా మనయుద్ధ ప్రయత్నాన్ని ముంచగలదు.

మనమేమాత్రము దుర్వ్యయం చేయరాదు. జీవనావసరములైనవాటిని మాత్రమే కొనాలి. మరిమనము నిలువచేసేడబ్బు?—అతి క్షేమకరమైన పెట్టు బడి ద్వారా, దాని చేతకూడా యుద్ధంచేయింతాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లు
...రేక డిఫెన్స్‌లోన్స్

సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10 ల మీద పదిసంవత్సరాలలో రు. 3/9 ది లాభము.

తప్పక మరేమైనా కొనేముందు—కొంచెం యోచించండి.

C. P. U. 31 TG.





శాంతిఅనోక్ తయారీదారులు, తణుకు ఫోన్ గోల్ జిల్లా.
సోల్ ఏజంట్సు:
శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు.



బిరడాక్రిందయున్న ఈ నీలు సారింజ, బంగారు వర్ణములు కలిగి 'A Tata Product' అనే పదములతో కూడియుండును.

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు: మద్రాసు, అండు నికేంద్రాబాదు.
టి. టాటా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.
టాటాపురం & బొంబాయివారిచే తయారుచేయబడినది.

తెనాలిలో రేవనింగువర్తతి

అమలుజరచుటకు ఏర్పాటులు

మార్చి 14:— తెనాలి పట్టణములో ఉన్న వార్డులలోనున్న గృహములలోనున్న మనుష్యుల సంఖ్యలను తెనాలి మునిసిపల్ ఉపాధ్యాయులు వ్రాయుచున్నారు. వివరించగా రేవనింగుపద్ధతి అమలులోనికి రావచ్చునని తెలియుచున్నది.

తెనాలి దుగ్గిరాలనుండి పడవలలో మచగాను ప్రాంతమునకు కొలువనుండి ఎగుమతి గాబడుచున్న బియ్యం, ధాన్యం మొదలగు ఆహారపదార్థములు గల పడవలను ప్రభుత్వం వారు ఆపివేశారి. నిన్నటిరోజున షుమారు 400 లస్తాలు బియ్యం దుగ్గిరాలవద్ద ఆపివేసిరని తెలియుచున్నది. (స్వ. వి)

ప్రకటన

సైసుమిల్ మిషినరీ విక్రయ ప్రకటన

మహాతాలూకు బెజవాడ హనుమకొండవారి వీధిలోయున్న శ్రీకోదండరామ సైసుమిల్ అను పేరుతో వడ్లు చేయుచూయున్న సైసుమిల్ యొక్క 60 H. P. నేమనల్ క్రూడాయిల్ యింజన్ 2-మిల్లర్లు 4 హల్లర్లు అంగుకు సంబంధించిన పూర్తి అయిన యావస్తువు సామానులు విక్రయించవలచినాము గానే కొనవలసినవారు బెజవాడలో మాతో కలసి మాట్లాడవలెను.

బెజవాడ 11-3-48 } ఇట్లు పొట్టిస్వామి & బ్రదర్సు,

FREE!! Gold Talisman (Govt. Registered) given by a sage in the palace of a Maharaja. Infallibly cures any disease and fulfils all desires. SHAKTI BHANDAR (Estd. 1928) P. O. Auliabad (Sylhet) Assam.

అద్భుత గ్రంథము
చతురంగ బోధిని
(Chess Instructor in Telugu Vol. 1)
కిరీను సర్వులకును, 1-4 సంపుటము సిద్ధముగ నున్నవి. గ్రంథములు 12 ప్రకరణములు. 34+283 పుటలు. పటములు అనేకములు కలవు. వెల రూ. 1-4-0. హిందీపాఠము కైవల్య బుక్ డిపోలోను, పటములతో గ్రంథార్థ చెక్కులతో వెలువడ్డ పుస్తకము కొరకును.

FREE!
ART PHOTO ALBUM
French Art Photos of beautiful young girls in charming poses are sent against -/5/- postage stamps with album free. Limited albums left. Order now lest you be disappointed.
C. OMAR & CO. P.B. 165, LAHORE.

జోసోజం ఈక్షు
(1) నాడీ, నుండెకు పాత్రంబులో ప్రత్యేకముగా బలం కలుగును. (2) బాధలను పెంచని మాన్య ఔషధిదను పట్టించును. (3) అల్లకల్లోలం నశించి, మనశ్శాంతి నొసగును. (4) బలహీన లిని స్వస్థయుచేసి తేజోవిరి, ఉజీర్తి, నరములు వ్యాధులను సంహరించును. (5) పురుషత్వమును హెచ్చించును. రాజయోగ్యదాయకము. వెల రూ. 5 మందులపెట్టెలో అడగండి. (జోసో నూనె మరీ కావలెనంటే వేరే మాకు వ్రాయండి. ఇబ్బందిమన్న పులకు. జాగ్రత్త.
జోసోకెమికల్ వర్క్స్, మద్రాసు.

ఆంధ్ర సెనేటు సభ

ప్రసంగాలు తెలుగులోనే యుండాలని తీర్మానించుట

ఎన్నికల వాయిదా కోరుట

(స్వకీయవిలేఖిని)

గుంటూరు, మార్చి 14:—

ఆంధ్రవిశ్వవిద్యాలయం సెనేటు వార్షిక సమావేశం నిన్నమధ్యాహ్నం సర్ సి. ఆర్. రెడ్డి వైస్‌ఛాన్సలరుగారి అధ్యక్షతను జరిగెను. రెండుగంటల క్రిందటనే రేడియోనుండి విడుదలయిన డి. వి. రామస్వామి ఎం. ఎల్. ఏ. గారు సభికుల వచ్చిరి.

విశ్వవిద్యాలయ వార్షిక నివేదికయు, ఆదాయ వ్యయపట్టికయు ఆమోదించబడెను.

కె. సర్వేశ్వర శాస్త్రిగారు సెనెటు ఎన్నికలు 1944 ఆగస్టువరకు వాయిదావేయవలెనని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానం ప్రతిపాదించిరి. దీనిపై తీవ్రమగు చర్చ జరిగెను. 1945 వరకు వాయిదావేయవలెననిరి. రామయ్యగారు సవరణ ప్రతిపాదించిరి.

అధ్యక్షులు తాము యీ విషయమున తటస్థంగా నుండునని చెప్పుచు, తిరిగి ఎన్నికలు జరుగుట శ్రేయస్కరం, క్రొత్తసభ్యులు వచ్చుటకు అవకాశ ముండును. అది డెమాక్రసీకి అనుకూలంగా నుండుననిరి. కస్తూరి శేషగిరిరావుగారు అధ్యక్షుని అభిప్రాయమునే బలపరచిరి.

డి. వి. రామస్వామి, లక్కరాజు సుబ్బారావు, కామేశ్వరమ్మగార్లు వాయిదానే కోరుచు, ప్రభుత్వంవారు శాసనసభల ఎన్నికలనే నిలిపివేసి జిల్లాబోర్డులను రద్దుచేసి తమ యిష్టంవచ్చినవారిని క్రొత్త సభ్యులుగ నియమిస్తున్న యీ సమయంలో ఎన్నికలు జరిపినచో సరియైన ప్రతినిధులు ఎన్నకోబడనేరని చెలిపిరి.

నాయకులు జైలులో నున్నందున మామూలు పరిస్థితు లేర్పడువరకు ఎన్నికలు వాయిదావేయాలని కామేశ్వరమ్మగారు కోరిరి.

సర్వేశ్వరరావుగారి తీర్మానం సవరణతో గూడ 29-7 వోట్లతో అంగీకరించబడెను. తిరుగు తటస్థంగానుండిరి.

తెలుగులో ప్రసంగాలు

వీలయినంతవరకు సెనేటు చర్చలు తెలుగులోనే జరగాలను తీర్మానం అధిక సంఖ్య వోట్లతో ఆమోదించబడెను.

లెక్కలలో బి. ఎస్. సి. ఆనర్సు డిగ్రీ తరగతి ఏర్పాటుచేయాలను తీర్మానం డా॥ ఎస్. భగవంతంగారు ప్రతిపాదించగ ఆమోదించబడెను.

విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయులుగ (టీచర్లు) ఉన్నవారు పరిశోధనలుచేసి అర్హత సంపాదించి, ప్రొఫెసరు గ్రేడులో కనీసవేతనం పుచ్చుకొంటున్నవారికి, జీతం ఎక్కువ చేయకుండా ఉద్యోగాలబోర్డు శిఫార్సుపై ప్రొఫెసరు అనుపదము వర్తించునట్లుచేయ సిండికేటు వారికి అధికారమిచ్చుచు తీర్మానించబడెను.

గుంటూరు ఫస్టు గ్రేడు కాలేజీలలో ఘనుకోర్సు నున్నందున, బి. ఏ. పాసుకోర్సు విశ్వవిద్యాలయం గుంటూరులో నున్నంతకాలం తీసివేసి లెక్కల టూటరు, తెలుగుశాఖలో లెక్చరరుషిపు తీసివేయాలని నిర్ణయించబడెను.

రిజిస్ట్రేషనుశాఖ గజిటెడు ఉద్యోగులు దివాన్ బహదూర్ బి. వి. శ్రీహరిరావు వాయిదాగారికేరున ప్రైజు ఏర్పాటు చేయుట కిచ్చిన రూ 500 కృతజ్ఞతతో అందుకొనిరి.

సభా ప్రారంభమున అధ్యక్షులు జిల్లా కలక్టరు మీననుగారికి అమెరికాలో ఉద్యోగమునందుకు అభినందించిరి.

అంతకుముందు జరిగిన అకడమికు కౌన్సిలు సభయందు కాలేజీలన్నింటిలో విద్యార్థుల వైద్యపరీక్ష నిర్బంధం చేయాలని, ఎకనమికుటూటుటుని, పెక్నాలజీ లెక్చరరుని నియమించాలని తీర్మానించబడెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయం అఫిలియేటెడు కాలేజీల ఉపాధ్యాయులసభ నిన్న సాయంకాలం ప్రొఫెసరు వెంకటరంగయ్యగారి అధ్యక్షతను జరిగెను.

వెంకటరంగయ్యగారు అధ్యక్షులుగను, టి. వెంకటరత్నంగారు కార్యదర్శిగను, బి. గోవిందరావు, జి. వెంకయ్య, ఎ. శేషగిరిరావు, సి. వెంకటరావు. రాఘవాచారిగార్లు సభ్యులుగను కార్యవర్గం ఏర్పడెను.

రాత్రి రా. బ. టి. జాలయ్యగారు మునిసిపలు అధ్యక్షులు విశ్వవిద్యాలయ సభలకు వచ్చినవారందరికి విందుచేసిరి.

స్త్రీల సభ

గుంటూరు స్త్రీల వినోదసంఘంవారు రెడ్‌క్రాసు బిల్డింగులో కలక్టరు మీననుగారి పతికి వీడ్కోలు విందొసంగిరి. వారు సత్యవతిగారు మీననపతి కొనియాడుచు ఉపన్యసించగ, ఆమె ఉచిత రీతి బదులు చెప్పెను.

దక్షిణ సైన్య విన్యాసములు

వేలకొలది సైన్యం పాల్గొనుట

మదరాసు, మార్చి 16:—

దక్షిణ సైన్యంయొక్క విన్యాసములు యిటీవల యీరాష్ట్రపు ఆగ్నేయభాగమున ఒక వారంపైగా జరిగిన పుడు మదరాసు పత్రికాప్రతినిధులు ఆహ్వానింపబడిరి.

సైనికశాఖయను ఒక కోయకమాండరు లెఫ్. జనరలు ఎ. సి. ఎఫ్. క్రిష్టిసనుగారు సి. బి. ఎం. పి. ప్రతినిధులను ఆహ్వానించి, యిరుపక్షసేనలు యుద్ధంచేయుచుండగ దూరం నుంచి చూపిరి. సైనికులలో ఎవరినంటే వారిని చూచి ప్రసంగించుటకును, ఫిరంగులు టాంకులు మున్నగునవన్నియు చూచుటకును అవకాశ మిచ్చిరి.

ఇంగ్లాండునుండి ఇండియాలో అన్ని ప్రాంతాలనుండి వచ్చిన ఆంగ్ల, భారతీయ సైనికులు అనేక వేల మందియు, అనేకం టాంకులు, సకవచ మోటారులు వేల ఫిరంగులు, ట్రెనుగనులు యీ "యుద్ధం"లో పాల్గొన్నవి. రాత్రింపవళ్లు యుద్ధంచేసి "దాడి వచ్చిన శత్రుసేనలను" రక్షకసేనలు తరిమివేసినవి. ఈ యుద్ధం యిటీవల టునీషియాలో కేసరీనుపాసువద్ద కొండకు సముద్రతీరానికి మధ్యగల సన్నని ప్రాంతంలో జరిగిన యుద్ధాన్ని పోలియున్నది. రాయలు విమానదళంకూడ యిందు పాల్గొన్నది. హరికేను ఫైటరు విమానాలు దిగువగ ఎగిరి సఫలయి మోటారులపైని టాంకులపైని ఫిరంగులపైని ప్రేల్చినవి. వెలింగుటను బాంబరువిమానాలు కూడ పాల్గొన్నవి.

యుద్ధం మందంగా నున్న సమయాన పత్రికాప్రతినిధులు మదరాసు సైనికులున్న తావునకుపోయి తెలుగువారగు సైనికులతో ప్రసంగించిరి. గుంటూరు, కర్నూలు, ఉత్తరార్కాడుల నుండి వచ్చుకొనబడిన వారు యిందుగలరు. ఈ సైనికులు 25 పౌనుల బరువుగల సంచులను ప్రేల్చే ఫిరంగులను వాడుచుండిరి. ప్రతినిధులు ట్రెనుగను కారియరులపైని టాంకులలోను ఎక్కి మిట్టపల్లములపై కొంతదూరం ప్రయాణంచేసిరి. అత్యంత శక్తివంతమగు ఫిరంగు లుపయోగించే విధం చూపబడెను. ఒకరాత్రి సైనికుల డేరాలలో విలేఖరులు గడిపిరి.

యుద్ధం ముగిసినానక దుమ్మధూళిలో ఎండలో తిరిగి అలసి రాత్రి యిల్లు చేరుకొనిరి. దక్షిణసైన్యపు సైనికులును సకవచ ఆయుధదళ యుద్ధశిక్షణమున ఆతితేరి రాష్ట్రరక్షణకు ఎక్కువ సమర్థత గడించిరి

తెనాలిపట్టణ రజకసంఘ కార్యవర్గపు ఎన్నికలు

తెనాలి, మార్చి 14:—

తెనాలిపట్టణ రజకసంఘమువారు శ్రీ తెల్లప్రోలు సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై చిలింగుపాడురు నీలిమందు సాధారణముగా ప్రతిదుకాణములో అందు బాటులో నుండులాగున ప్రభుత్వంవారు ఏర్పాటుజేయవలెననియు, ప్రతివాకి రేవు వద్దను నీటికొళాయిలను ఏర్పాటు గావింపవలెనని తెనాలి పురపాలక సంఘంవారిని కోరుచు తీర్మానించిరి. ఈ క్రిందివారిని నూతన కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకొనిరి. అధ్యక్షులు - కళ్లేపల్లి కోటయ్య ఉపాధ్యక్షులు - మునిపల్లి కుటుంబయ్య, కార్యదర్శి ముత్యాల శ్రీరాములు సంయుక్త కార్యదర్శి గంజిరిమళ్ల నారాయణగార్లు. (స్వ. వి.)

శ్రీ దేశోద్ధారక నాగేశ్వర పశు ప్రదర్శనము

తెనాలి, మార్చి 14:—

శ్రీ దేశోద్ధారక నాగేశ్వర పశు ప్రదర్శన కార్యవర్గము మొన్న తెనాలి కోఆపరేటివ్ మిల్కుసప్లయి సొసైటీ ఆఫీసులో శ్రీ వడ్లమూడి కోటయ్యచౌదరిగారి అధ్యక్షతను సమావేశమై తెనాలిలో శ్రీరామనవమి వుత్సవము సందర్భంలో జరుగు శ్రీ దేశోద్ధారక నాగేశ్వరపశుప్రదర్శనము జయప్రదముగా జరుగుటకు ఒక రక్షణసంఘము నియమించిరి.

ప్రదర్శనమునకు వచ్చు పశువులకు పందెములను నిర్వహించుటకు 1. శ్రీ వడ్లమూడి కోటయ్యచౌదరి బి. ఎ. బి. యల్. 2. శ్రీ ఘంటా నాగేశ్వరరావు, 3. శ్రీ నలజాల సుబ్బారావు, 4. శ్రీ నన్నపనేని సోమయ్యగార్లను పందెముల ప్రత్యేక సంఘముగా ఎన్నుకొనిరి. (స్వ. వి.)

కోయంబత్తూరు చేనేతగాండ్రకు నూలు

కోయంబత్తూరు, మార్చి 15:—

కోయంబత్తూరు మిల్లు యజమానులు చేనేతగాండ్రకు 1500 బేళ్ల నూలునుసప్లయి చేయుటకు నేసిన ఒప్పందము భిన్నమైనందున నూలు కమిషనరు నిన్న యిక్కడి రెండు మిల్లులకు వెళ్లి వాటిలో నుండిన నూలును చేనేతగాండ్రకుగాను వళపరచుకొనిరి.

గస్తీదళములమధ్య పోరాటము

ట్యునిషియాలో మిత్రవిమానదాడులు

లండను, మార్చి 14:—

మిత్రమండలి ప్రకటన:—

"ట్యూనీసియా ఉత్తరభాగములోను మధ్యభాగములోను దక్షిణ భాగములోను గస్తీదళములమధ్య పోరాటము తప్ప వేరేవిశేషము లేవియు లేవు. వాతావరణము సరిగా లేకపోవుటవల్ల తీవ్రమగు విమాన దాడులును లేకుండెను. మారెత్ లోటలమీద బ్రిటిషు విమానములు కొలదిగా దాడి సాగించెను. టేబ్సుకు ఆగ్నేయమున 4 శత్రువిమానములు ధ్వంసమైనవి. ఆల్జీరియా కోస్తా దగ్గర జర్మను టార్పిడో విమానముల గుంపులో ఒకటి కూల్చబడెను. మిగతవాటికి దెబ్బలు తగిలినవి. ఒక్క బ్రిటిషువిమానమైనను నష్టముకాలేదు"

డార్వినుపై 49 శత్రువిమానములు

నష్టము అత్యల్పము

లండను, మార్చి 16:—

ఆస్ట్రేలియా వాయవ్య భాగమున లోస్తా పట్టణమగు డార్వినుపైకి 49 జపాను విమానములు వచ్చి బాంబులు వేసినవనియు ఎక్కువ నష్టము కలుగలేదనియు మిత్రమండలి ప్రకటన ద్వారా తెలియుచున్నది

డార్వినులో 2 జపాను బాంబరు 12 జపాను ఫైటరు విమానములు పడగొట్టబడెను. మిత్రమండలికి 4 స్పిట్ ఫైరువిమానములు నష్టమయ్యెను.

డోబోను సమీపించు 3 జపానుసైనిక నావలకు బాంబుప్రయోగముచే నష్టము కలిగెను.

నిప్పుపుల్లలను ఎక్కువ ధర కమ్మినందుకు

రెండునెలలు ఖైదు రూ 500 జుర్మానా

బొంబాయి, మార్చి 15:—

బొంబాయిలో లామింగ్టను రోడులో ఒక హోటేలు మేనేజరు ఒక కొట్టాదారుకు రెండు నిప్పుపెట్టెలనమ్మెనని రెండు పెట్టెలకును ఖరీదు అయిదుకానులుపుచ్చుకొనుటకు బదులుగా ఆరుకానులు పుచ్చుకొనెను. ఒకకానీ హెచ్చుగా పుచ్చుకొనినందుకు అతనిమీద కేసు చేయబడెను. మెజిస్ట్రేటులో ప్రధాన రాజధాని మేజిస్ట్రేటు నేడు అతనికి రెండు నెలలు ఖైదును రు 500 లు జుర్మానా దానిని చెల్లించనిచో మరి రెండునెలలు ఖైదును విధించెను. "ఇప్పుడు యుద్ధమువలన ప్రజలకు ముఖ్యముగా కావలసిన అన్ని సరుకులకును ధరలు చాలా హెచ్చుగానే యున్నవి. ఇట్టి సమయములో వర్తకులు నిర్ణయించబడిన ధరకంటే ఒక దమ్మిడీని హెచ్చుగా పుచ్చుకొనినను కూడా వారికి శిక్షను విధించి తీరవలెను. కావునే ఈ మేనేజరు రెండు నిప్పుపెట్టెలకును ఒక కానీని మాత్రమే హెచ్చుగా పుచ్చుకొనినను నేనితని కి రీతిగా శిక్ష విధించుట తప్పని సరియైనది" అని మేజిస్ట్రేటు చెప్పెను.

నుంటూరుజిల్లా ఎలిమెంటరీ టీచరు మేనేజర్ల సంఘము తరపున కార్యదర్శి జి. ఎస్. శర్మగారును, బి. శేషగిరిరావుగారును 12 వ తేదీన విద్యాశాఖ కార్యదర్శి ఇ. సి. పుడుగారిని చూచి, పాఠశాలలకు ఇంజ్లు అద్దెలకు గ్రాంటులు యిమ్మని కోరుచు విన్నపము దాఖలు చేసినట్లు తెలుపుచున్నారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మార్చి 16:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	75-8-0 76-0-0
,, ,, ,,	75-8-0 76-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెలకెక్కు రకం	160-0-0 162-0-0
ఎక్సు సెల్లర్	165 0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	18-10-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు సెల్లరు	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	205-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9 43-11-5

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 16:—		1-0 గం
పవరను 1-కి	(టోకు ధర)	50-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	50-6-0
పెట్లా బంగారు	(తులం)	71-4-0
గోల్డు మూసా తులము 1-కి		70-8-0
సీమవెండి తులము 100-కి	(రేటు)	112-0-0
వెండి తులం 1-కి		1-2-3

కొద్ది ప్రతులు మాత్రమే గలవు. త్వరపడుము!!

అనుభవహోమోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, పసుగుణదిపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు పేర్కొనుభాగములుగా లేటలెటరులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు. 0-1-3 ఘంటుతో 100 మంది రోగులకు ఔషధ మియ్యవచ్చును. ఇన్యుసిహోమోపతి వైద్యకళాశాలవారి పాఠ్య గ్రంథము. వైద్యునకు అత్యవసరమైన గ్రంథరాజము. నిరపాయకరమగు విధమున యింజెక్షను మందులు తయారుచేయు విధానము, యింజెక్షనుచేయు విధానము యిందు విపులముగా వ్రాయబడినవి. దీని వెల రు. 8.0-0.

N. B. కాగితము ధర పెరగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమోపతి మెడికల్ హాల్,
కింతాడకోటపాడు పోస్టు, విశాఖపట్నం జిల్లా.

హిందూదేశములోని బలహీనజనులకు
ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనతి మొదలగు వ్యాధులను పోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యూనాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన నేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము కలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలాచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address: 4 (2-79)
The Manager,
AKSIRI DWAKHANA (A.P M) KALANMAHAL, P.B.41, DELHI.



మీకు వర్తమానకాలములో సుఖముగా నుండవచ్చును. కాని భవిష్యత్తు మీకు తెలియదు; మీరు రానున్న అనిశ్చయమైన భావికాలముపై ఆధారపడి దాని దయాదాక్షిణ్యములకు గురి కాగూడదు.

ఇప్పటినుండియే మీ దిన సంపాదన నుంచి కొంత సొమ్మును భవిష్యత్తునకు గాను కూడబెట్టుకొనుట మంచిది.

మాతో సంప్రదింపుడు:—

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ,
లిమిటెడ్.
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:—ఎస్ప్లనేడ్, మదరాసు.

బహిష్టు—వీకారణంవల్లనైనా, నెలలుతరబడి తేగా నిలచిపోయినచో 'కుమారి' (రిజిస్టర్డు) గ్యారంటీగా, మానలేకుండా, అతిశీఘ్రముగా ఋతుస్రావమును చేకూర్చును. వంతౌవనరోగానికిగూడా పనిచేస్తుంది. రూ. 2/- పోస్టేజి 9 అ. చొరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Chanditolla(Russa), Tollygunge Calcutta.

మహా సూర్యావర్తి
వైద్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
అర్వరసాయనశాల, ముత్యాల.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

(ఇంగ్లాండులో స్థాపితము.)

1890 ఇండియన్ రైల్వేల 9-వ చట్టము లోని 55, 56 సెక్షనుల ననుసరించి వేలం అమ్మకము నోటీసు.

ఇండ మూలముగా తెలియజేయునదేమనగా, కన్‌సైనీలు డెలివరీ తీసికొనని దాకాకలించిన యీదిగువ సరకులు, నేషనల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కలకత్తావారు, బి/1913 నం॥ ఏప్రిల్ 3-వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటలలోపుగా రైల్వేకు, ఆ తేదీవరకు చెల్లించవలసిన ఛార్జీలను చెల్లించి డెలివరీ తీసుకొననచో వారి బాధ్యతపైననే సదరు తేదీన సాయంత్రం గం 3 లకు మద్రాసు, సాల్టుకొటారస్సందు బహిరంగముగా వేలం వేయబడును.

కొనదల్చుకున్నవారు, సరకుయొక్క మొత్తము, నాణ్యమును పాటపాడకపూర్వం ఎప్పుడైనను పరిశీలించుకొనవచ్చును. సరకును పరిశీలించుకొనుటకు, మద్రాసు, సాల్టుకొటారస్సు, గూడ్సు ఏజెంటుగారిని అడుగవచ్చును. పరిశీలించుకొనవచ్చినవారికి అనుమతింపవలసినదిగా వారికి అధికార మివ్వబడెను.

కన్‌సైన్‌మెంటు:—అగర్ పారాసుంచి బెంగుళూరు కంటోన్‌మెంటుకు

	ది 11-5-42 వ తేదీ పార్సెల్ బిల్ నెం. 747082
	4 కేసులు స్వదేశీ సిగరెట్లు—ఇన్వాయిస్‌లో వేయబడిన తూకము 6/32 మణుగులు.
పంపినవారు:—	ది నేషనల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కలకత్తా
కన్‌సైనీలు:—	ది నేషనల్ టుబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బెంగుళూరు.
పరతులు:—	నగదు చెల్లించవలెను.

1939 మద్రాసు బొగాకు చట్టనిబంధనల ననుసరించి (అమ్మకము లైసెన్సు పత్రము) లైసెన్సుగాంచిన వర్తకులుతప్ప యితరు లెవ్వరు 300 సిగరెట్లకన్న ఎక్కువ కొనుటకు అనుమతింపబడదు.

మద్రాసు, } టి. స్టీఫెన్ సన్,
ది 13—3—1948 } సీఫ్ కమ్మర్షియల్ మానేజరు.